


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 ఫిబ్రవరి 2026 15 పేజీలు

# ఆశలు ఫలించేనా...
# అడియాసలు అయ్యేనా..!




సూర్య రాయికల్

మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు చివరి అంకం నేడు. పార్టీల బీఫామ్ కోసం ఆశలు పెట్టుకున్న నాయకులకు ఆశలు ఫలించిన అనేది నేడు. ఏ పార్టీలో చూసిన ముగ్గురేసి ఆశావాహులు ఎన్నికల బరిలో నిలువగా ప్రధాన పార్టీల బీఫామ్ కోసం ఎదురుచూడడం నాయకులవంతయింది. పార్టీ కోసం కష్టపడ్డ పని చేసే నాయకునికి దక్కుతుందా ధన బలం కుల బలం కలిగిన నాయకులకు బిఫామ్ దక్కుతుందా అనే చర్చ, అన్ని మున్సిపాలిటీలలో అన్ని వర్గాల్లో ఈసారి అధికారం వంతు ఎవరికి వస్తుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. జగిత్యాల జిల్లాలో బీఫామ్‌ల లొల్లి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. 2లో

- పార్టీ బి ఫామ్‌ల కోసం అభ్యర్థుల ఎదురుచూపులు
- అన్ని పార్టీల్లో ఇదే తంతు.. ఎవరికి దక్కేనో అధికార వంతు
- అధికార పార్టీల వర్గ పోరు ప్రతిపక్ష పార్టీల ప్రచార జోరు.

---

ముఖ్యమంత్రి సభస్థలిని పరిశీలించిన

## ఎమ్మెల్యే మేడిపల్లి, కమిషనర్ గౌస్ ఆలం

సూర్య చొప్పదండి (వివరాలు లోపలి పేజీల్లో)

## మున్సిపల్ ఎన్నికలకుకట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

సూర్య కరీంనగర్ ప్రతినిధి (వివరాలు లోపలి పేజీల్లో)

## తాహసిల్దార్ కార్యాలయంలో "ఇంటి దొంగలు"...

- గోప్యంగా ఉండవలసిన సమాచారం లీకులు...

సూర్య ముస్తాబాద్ (వివరాలు లోపలి పేజీల్లో)

---

జగిత్యాలలో కొలిక్కిరాని

# కాంగ్రెస్ పార్టీ టికెట్ల లొల్లి



- మాజీ మంత్రి ఇంటి ఎదుట కాంగ్రెస్ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిల వైరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తల పాలిట శాపంగా మారింది. సంవత్సరాల (మిగతా 2లో)

## బి ఫాంల కోసం ఉత్కంఠ....!!

- అధిష్టానం పై ఒత్తిడి
- ఒకవైపు బుజ్జగింపులు, మరోవైపు ప్రయత్నాలు



సూర్య, హుజురాబాద్ 8లో

---

మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే

# ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ ప్లాన్

- 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?
- రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలే
- బీఆర్ఎస్‌కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లే
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, కబ్జాలతో దోచుకుతిన్నరు
- కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చే బాధ్యత నాది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ 2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



# ఆశలు ఫలించేనా... అడియాసలు అయ్యేనా..!

**సూర్య,రాయికల్**

జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీలలో అటు అధికార పార్టీలో,ఇటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలలో బీఫాంలో కోసం ఎదురు చూడడం అభ్యర్థుల వంతు కాగా, సీటు ఎవరికి ఇవ్వాలో తెలవక అటు అధికార పార్టీ నాయకులకు ఇటు ప్రతిపక్ష పార్టీల నాయకులకు తలనొప్పిగా మారింది. రెండు మున్సిపాలిటీలలో ఒక్కో పార్టీ నుండి ముగ్గురేసి అభ్యర్థులు వివిధ వార్డుల్లో పోటీ చేయడానికి పెద్ద మొత్తంలో నామినేషన్లు దాఖలు చేశారు.

**- అధికార పార్టీలో వర్గ పోరు... ప్రతిపక్ష పార్టీలో అభ్యర్థుల ప్రచార జోరు.**

జగిత్యాల రాయికల్ మున్సిపాలిటీలలో అధికార పార్టీ కాంగ్రెస్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గం అనే ధోరణిలో అభ్యర్థులు అధిక సంఖ్యలో నామినేషన్ వేశారు. అధికార పార్టీలో నాయకుల మధ్య పోరుతో మొదటి నుండి పార్టీ కోసం పనిచేసిన అభ్యర్థులకు బీఫామ్ వస్తుందా,లేక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వెంట నడుస్తున్న నాయకులకు బి ఫాం వస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది. ఏ వర్గం వారికి సీటు వచ్చిన మరో వర్గం వారు రెబల్గా పోటీలో నిలిచేందుకు సిద్ధపడుతున్నారు. అధికార పార్టీ వర్గపోరుకు నేటితో తెరపడనుంది. సీటు కోసం ఆశలు పెంచుకున్న నాయకులకు ఆశలు చిగురించుతాయా లేక ఆడి యాసలు అవుతాయా అనే ది నేటితో తేట తెల్లం కానుంది.

**- ప్రతిపక్ష పార్టీలో అభ్యర్థుల ప్రచార జోరు..**

జగిత్యాల రాయికల్ మున్సిపాలిటీలలో వర్గపూరులు ఆసరాగా తీసుకొని ప్రధాన ప్రతిపక్ష పార్టీల టిఆర్ఎస్ బిజెపి నాయకులు తమ వార్డులలో ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. అధికార పార్టీలో బీఫామ్ కోసం ఎదురుచూడడం నాయకుల వంట అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మాత్రం అభ్యర్థులు రోజుకో కాలనీ చొప్పున ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఒక్కొక్కరు తమ వార్డులలో రెండు నుండి మూడుసార్లు తమ గుర్తుకు ఓటు వేయాలని ఇల్లు తిరుగుతూ ప్రచారం నిర్వహించగా అధికార పార్టీలో మాత్రం ఎవరికి బి ఫాం అందుతుందో తెలువక తలలు పట్టుకుంటున్నారు. లేటుగా వచ్చిన బీఫాములతో లేటెస్ట్ గా అధికార పార్టీ ఎక్కువ సీట్లు దక్కించుకుంటుందా లేక అధికార పార్టీ వర్గ పోరు ను ఆసరాగా చేసుకున్న ప్రధాన ప్రతిపక్ష బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఉమ్మడిగా ఎక్కువ సీట్లు సాధించుతాయా వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ ప్లాన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ కిసాన్ నగర్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్--బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, అలాంటి పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పెన్షన్ల పెంపు వంటి హామీలు అమలు కాలేదని గుర్తు చేశారు. గత రెండేళ్లుగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్కు కాంగ్రెస్ ప్రభుత్వం నయాపైసా కూడా విడుదల చేయలేద´ని, అలాంటప్పుడు అభివృద్ధి ఎలా సాధ్యమవు తుందని నిలదీశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలే ప్రధానంగా కనిపించాయని విమర్శించిన బండి సంజయ్, కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు ఎక్కడి నుంచి తెస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లేనని వ్యాఖ్యానించారు. కరీంనగర్లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అంతా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. తాను ఎంపీగా, కేంద్ర మంత్రిగా కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తే, బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయలు కొట్టి తమవేనని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. తాను కరీంనగర్ కోసం తెచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో బుక్లెట్ను విడుదల చేశామని తెలిపారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే, కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 28, 29, 30, 35, 36 వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు....

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల



కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు .పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో




చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి, కమిషనర్ గౌస్ ఆలం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఈనెల ఐదవ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి సభా స్థలిని చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సామాన్య ప్రజానీకానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాలలో కొలిక్కిరాని కాంగ్రెస్ పార్టీ టికెట్ల లొల్లి

*(మొదటి పేజి తరువాయి)*

తరబడి పార్టీ జెండా మోసిన తమకు టికెట్ దక్కకుండా కొత్తగా పార్టీలో చేరిన ఎమ్మెల్యే వర్గీయులకు టిక్కెట్లు ఇస్తారని ప్రచారం జరుగుతుండటాన్ని జీవన్ వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గాంధీ నగర్ కు చెందిన బొల్లి శేఖర్ అనే కార్యకర్త మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వగృహం ఇందిరా భవన్ ఎదుట ఒంటిపై డీజిల్ పోసుకుని నిప్పటించుకునే ప్రయత్నం చేశాడు. అక్కడే ఉన్న తోటి కార్యకర్తలు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. పట్టణంలోని 16 వ వార్డుకు చెందిన బొల్లి శేఖర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించగా ఎమ్మెల్యే వర్గీయునికి టికెట్ దక్కనుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుందని మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్టు బాధితుడు తెలిపాడు. 20 సంవత్సరాలుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి వెన్నంటి ఉండి పార్టీ జెండా మోసిన తనకు టికెట్ దక్కదేమోనని ఆందోళనకు గురై ఈ ప్రయత్నానికి ఒడిగట్టినట్టు బాధితుడు తెలిపాడు. కాగా బి ఫామ్ లు సమర్పించడానికి 3 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉండగా కాంగ్రెస్ పార్టీలో ఇంకా టిక్కెట్ల లొల్లి ఎటూ తేలకపోవడంతో కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న సీనియర్ కార్యకర్తల పరిస్థితి అయోమయంగా మారింది.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




గంజాయి సేవిస్తూ, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో దానిని అమ్ముతున్న ఇద్దరు యువకులను పెద్దపల్లి టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం 11:30 గంటల సమయంలో పెద్దపల్లి కలెక్టరేట్ సమీపంలో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ఈ గ్యాంగ్ పట్టుబడింది.పోలీసుల కథనం ప్రకారం కరీంనగర్కు చెందిన ఖాజా బషిరుద్దిన్ (24, శాంతినగర్, చింతకుంట), షోయబ్ అక్తర్ (23, నివాసం: ఖార్ఖానగడ్డ) అనే ఇద్దరు యువకులు జల్సాలకు, గంజాయికి బానిసయ్యారు. ఈ క్రమంలో నాగపూర్ రైల్వే స్టేషన్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, తిరిగి కరీంనగర్ పరిసరాల్లో ఇతరులకు ఎక్కువ ధరకు విక్రయించేందుకు తీసుకువస్తుండగా సోమవారం ఉదయం వీరిద్దరూ గంజాయితో ప్రయాణిస్తున్న బజాజ్ ఆటోను పోలీసులు కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న తనిఖీలలో పట్టుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 40 వేల రూపాయల విలువైన 807.52 గ్రాముల ఎండు గంజాయిని, అలాగే రవాణాకు ఉపయోగిస్తున్న బజాజ్ ఆటోను పోలీసులు సీజ్ చేశారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయించినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేష్ హెచ్చరించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 ఫిబ్రవరి 2026




# రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**

గత ప్రభుత్వంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందిస్తుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 31 మంది రైతులకు 6.78 లక్షల విలువగల వ్యవసాయ యాంత్రికరణ పరికారాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని రైతు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసినప్పటికీ కూడా దేశానికి వెన్నుముక రైతు అని రైతును అన్ని రకాల ఆదుకోవాలనే ఉద్దేశంతోనే రెండు లక్షల రూపం



లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి దేనాని అన్నారు. గతంలో కేసీఆర్ వరి చేస్తే ఉరిఅని రైతులను బెదిరించాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి కటింగ్ లేకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి వారి ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు.పది సంవత్సరాల నుండి లేని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఇచ్చిందని అన్నారు. వ్యవసాయ పరికరాలు ఇక ప్రతి సంవత్సరం రైతులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రణీత, సర్పంచ్ నల్లమోహన్, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,ఉమ్మడి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముధుగంటి సురేందర్ రెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు రైతులు ఉన్నారు.



# నిత్యం సాధన చేయాలి... విజయం సాధించాలి

**- టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి - రైటింగ్ ప్రాక్టీస్ చేయాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలో10 వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల ప్రేరణ, అవగాహన తరగతులు ప్రారంభం**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై నిత్యం సాధన చేయాలని, విజయం సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటలపాటు చేయాలని సూచించారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిర పడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కార్యక్ర మంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## పేదల గొంతుకైనా సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- టీ. స్కైలాబ్ బాబు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పేదల గొంతుకగా నీతి నిజాయితికి మారు పేరుగా ఉన్న సిపిఎం అభ్యర్థుల ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ. స్కైలాబ్ బాబు కోరారు.సిరిసిల్లలో సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యురాలు జవ్వాజీ విమల అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ.స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు మద్యం ఓటర్లను మభ్యపెట్టడానికి కాంగ్రెస్,బిజెపి, టిఆర్ఎస్ లు ప్రయత్నం చేస్తున్నాయని,నీతి నిజాయితీగా ప్రజా సమస్యలను ఏజెండాగా పెట్టుకొని ప్రజల కోసమే పని చేసే పార్టీ సిపిఎం ఉందన్నారు.ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే బి.వై.నగర్, సుందరయ్య నగర్‌లు ఏర్పడ్డాయని,బీడీ కార్మికుల, పవర్లూమ్ కార్మికుల సమస్యలకై నిరంతరం పోరాడుతుందని అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ లో ప్రశ్నించే గొంతుక పేదల బాధలను పాలకుల దృష్టికి తీసుకెళ్లగలిగే పార్టీయే సిపిఎం అని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని సిపిఎం అభ్యర్థులైన 21 వ వార్డు కోడం రమణ,34వ వార్డు రాపల్లి రమేష్, 33వ వార్డు ఎలిగేటి రాజశేఖర్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సమావేశ అనంతరం సిపిఎం అభ్యర్థులకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బి ఫారాలు అందజేశారు. అభ్యర్థుల వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ,గురిజాల శ్రీధర్, శ్రీరాముల రమేష్ చంద్ర,సిపిఎం పార్టీ నాయకులు రామంచ అశోక్, సావనపల్లి రాములు, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, దాసరి రూప, తన్నీరు లక్ష్మీరాజం,లక్ష్మీ,బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు,తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతర ఆహ్వాన వాల్ పోస్టర్ల ప్రారంభం

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆహ్వాన వాల్ పోస్టర్లను తెలంగాణ వ్యాప్తంగా అతికించేందుకు ఏర్పాట్లు చేపట్టారు.ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలో జరగనున్న మహాశివరాత్రి జాతరకు సంబంధించి తొలి వాల్ పోస్టర్‌ను ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ ప్రారంభించారు.ఈ జాతరకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో, జాతర వివరాలు భక్తులకు తెలియజేసేందుకు వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

## తాళ్లపల్లి, సిరికొండ గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచులు

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని తాళ్లపల్లి, సిరికొండ గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం గ్రామాలాభివృద్ధికి మంజూరు చేసిన పనులను సర్పంచులు సింగిరెడ్డి రచన వెంకట రాశీరెడ్డి, గొడుగు విఠల్‌లు సోమవారం పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేయనుకోవాలని కోరారు.పనులు చేస్తున్న స్థలంలో కూలీలకు అన్నీ విధాలా ఏర్పాట్లు చేసేలా ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్కానీపేట సర్పంచ్ కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎలుక రామస్వామీ,ఏఎంసి డైరెక్టర్ తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదవుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

**- అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



యాదవుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపేట మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి బిఆర్ఎస్ నాయకులు దహనం చేయడానికి తీవ్రంగా ఖండించారు. దిష్టిబొమ్మకు గొర్రె తలకాయను పెట్టి మా యాదవులను అవమానపరిచారని, యాదవుల మనోభావాలను, ఆత్మ అభిమానం దెబ్బతీసే విధంగా బిఆర్ఎస్ నాయకుల వ్యవహరించారని యాదవ జాతికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. యాదవుల జోలికి ఎవరైనా వస్తే తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా కృష్ణ కాంత్ యాదవ్ హెచ్చరించారు.

## పాలక వర్గానికి గౌడ కులస్తులు సన్మానం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గ్రామ శ్రీ రేణుక దేవత ఎల్లమ్మ సిద్ధోగం సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు స్థానిక గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ... గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగంకు మంగళవారం జరిగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు, ప్రజలు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద,ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, వార్డ్ సభ్యులు అర్షం లావణ్య, అర్షం అనూష, పాటి రేణుక,ఈసరి శిల్ప, లింగాల శ్రీనివాస్,తూం గణేష్,పాటి సుధాకర్,గుంటపెల్లి నారాయణ,పిట్ల మనోహర్, గ్రామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, గౌడ కులస్తులు యువకులు పాల్గొన్నారు.

# నల్లగొండ లక్ష్మి నరసింహాస్వామి భక్తులకు తప్పని తిప్పలు

**- వర్షం పోయాక గొడుగు పట్టడం తప్ప, ముందస్తు చర్యలెక్కడ**

**- చలిలో బస్టాండ్ వద్ద బస్సుల కోసం నిరీక్షణ... నల్లగొండలో అవస్థలు**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తజన సందోహంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో స్వామివారి క్షేత్రం కన్నుల పండుగగా మారింది. అయితే, ఉత్స వాలు ముగించుకొని తిరుగు ప్రయాణం ప్రారంభించిన భక్తులకు మాత్రం తీవ్ర ఇబ్బందులు తప్పలేదు.సోమవారం తెల్లవారుజామున ఉదయం 4 గంటల నుంచే నల్లగొండ గ్రామ బస్టాండ్ వద్ద భక్తులు బస్సుల కోసం నిరీక్షించాల్సి వచ్చింది. చలిగాలులు వీచుతున్నప్పటికీ, ఉదయం 5:30 గంటలు దాటినా ఒక్క బస్సు



కూడా అందుబాటులో లేకపోవడంతో భక్తులు చలిలో వణికిపోతూ అవస్థలు పడ్డారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని భక్తులు వాపోయారు. స్వామివారి దర్శనం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని వారు తెలిపారు. కొందరు భక్తులు అధిక ఛార్జీలతో ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. "బ్రహ్మోత్సవాల సమయంలో దేవాదాయ శాఖతో పాటు తెలంగాణ ఆర్టీసీ సమన్వయంతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి" అని భక్తులు కోరారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, తెల్లవారుజామున బస్సులు అందుబాటులో ఉంచితే భక్తులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. భక్తుల సౌకర్యమే పరమావధిగా భావించే స్వామి వారి క్షేత్రంలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్వామివారి కృపతో పాటు అధికారుల దృష్టి కూడా భక్తులపై పడాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి రాజ గౌడ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి రాజ గౌడ్ హెచ్చరించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్-2010 యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఛాంబర్‌లో జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని,



రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్, పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని, స్టాఫ్‌ను గాని ఆడ్ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించుకోవాలని, చట్టంలో పొందుపరిచిన అంశాలను అన్ని దవాఖానాలు పాటించాలని తెలిపారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్స్ కు డివిజన్ల వారిగా కొన్ని హాస్పిటల్స్ కేటాయించి ఎల్లప్పుడూ వారిని తనిఖీ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి స్పెషల్ బ్రాంచ్ వెంకటరమణ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం

**- తరలివచ్చిన వేలాది భక్తజనం**

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభపల్లి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత ప్రధాన ఘట్టం స్వామివారి రథోత్సవం సోమవారం కనుల పండువగా ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల, సన్నాయిల మేళాల మధ్య,పులమాలలతో అలంకరించిన రథంపై వేంకటేశ్వరస్వామి,అమ్మవార్లను ఆశీనులు గావించారు.భక్తులు రథంపై టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.భక్తజన సందోహం మధ్య గోవిందా నామ స్మరణతో భక్తులు పోటాపోటీగా రథాన్ని ముందుకు లాగుతూ రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ రాం నరసింహారెడ్డి, స్థానిక ఎస్ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, సర్పంచ్ భూపల్లి రాజయ్య, ఉపసర్పంచ్ యాగాండ్ల గంగయ్య, అవ్వ సాయి క్రిష్ణ,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**సూర్య కోరుట్ల రూరల్**

పౌర్ణమి సందర్భంగా కల్లూరులోని నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా స్వామి వారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు మహా అన్నదాన ప్రసాద వితరణ చేసినట్లు గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతా రమేష్ ఉపసర్పంచ్ జంగా స్వామి వార్డు సభ్యులు సునీత శ్రీధర్ స్రవంతి పెద్దిరాజు స్రవంతి గ్రామ పుర ప్రముఖులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను సేకరణ అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నట్లు తెలియజేశారు.



# కొండాపూర్‌లో త్రాగునీటి సరఫరా సర్వే

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం రోజు త్రాగునీటి సరఫరా కోసం, వచ్చే ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా చేయడం కోసం ఇప్పటినుండి తగిన ప్రతిపాదనలు తయారు చేసుకొనుటకై గ్రామంలోని బోరు బావులు నీటి ట్యాంకులు చేతిపంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జి శివాని మాట్లాడుతూ చేతి పంపులు నీటి బావులు నీటి ట్యాంకులను పరిశీలించిన ప్రతిపాదనలను తయారు చేసి జిల్లా యంత్రాంగానికి పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజుమ, ఎంపీఓ నీరజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇషాక్‌లు పాల్గొన్నారు.



# గుమ్లాపూర్‌లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఘనంగా జరిగింది. ఉదయ పూర్వం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు హోమాలు నిర్వహించారు సాయంత్రం స్వామివారు రతంపైన తిరువీధుల్లో ఊరేగారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను తిలకించారు. ఈ జాతరలో సర్పంచ్ రౌట్ల స్రవంతి, శ్రీకాంత్, దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీ వాత్సవ, సర్పంచ్ రౌట్ల స్రవంతి ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు, శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అదనపు ఎస్పీకి ఎస్పీగా పదోన్నతి

**- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఎస్పీగా పదోన్నతి పొందినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి అశోక్ కుమార్ చేతుల మీదుగా పిప్పింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శేషాద్రిని రెడ్డి భుజాలపై ఎస్పీ స్టార్ చిహ్నాన్ని అలంకరించి అభినందిస్తూ, ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ట్రాఫిక్ డీసీపీగా బదిలీ అయిన సందర్భంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్రావుపేట గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.95 వేలు మంజూరు కాగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తటిపర్తి శైలేందర్ రెడ్డి సూచనల మేరకు లబ్ధిదారులకు మూడు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహహర్నిశలు పాటుపడుతుందన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ హాస్పిటల్ వైద్యం చేసుకోలేని పేదవారికి సీఎం ఆర్ ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కోటలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,గ్రామశాఖ అధ్యక్షుడు దుంపేట సత్యం,గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు కుస వినోద్,నాయకులు సమ్మెట బాపురాజు, కల్లు చంద్రయ్య, కల్లు మంగయ్య,రమేష్,శ్రీనివాస్,భోగే రాజయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.



# సైకత శిల్ప ప్రతిష్టారాధనకు ఆహ్వానం

**సూర్య జగిత్యాల అర్బన్**

కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎగ్జిభిషన్ గ్రౌండ్‌లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు. సోమవారం ఇందిరా భవన్ లో కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్, కళ్ళేపెల్లి దుర్గయ్య, వరప్రసాద్, వెంకట్ రెడ్డిలున్నారు.



# విద్యార్థులందరికీ ప్రాథమిక సామర్థ్యాలు తప్పనిసరి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

విద్యార్థులందరికీ ప్రాథమిక సామర్థ్యాలు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ (FLN) అమలుపై జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం పై పూర్తి పట్టు ఉండాలని, 3వ తరగతి పూర్తయ్యే నాటికి ప్రతి విద్యార్థి ధారాళంగా చదవడం, రాయడం, కూడికలు, తీసివేతలు వంటి ప్రాథమిక గణిత సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి, ఎఫ్.ఎల్.ఎన్ (తొలిమెట్టు) కార్యక్రమం అమలవుతున్న తీరును నిరంతర పర్యవేక్షించాలని, పాఠశాల విద్య లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా వారి సామర్థ్యాలు మేరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు బోధనా ఉపకరణాలు సులభంగా అర్థమయ్యేలా టి.ఎల్.ఎమ్ (TLM - Teaching Learning Material) ను విద్యార్థులు వినియోగించుకోవాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలి కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్ ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో

# ఆపరేషన్ స్మైల్-XII విజయవంతం

## - కమీషనరేట్ పరిధిలో 166 మంది బాలలకు విముక్తి, 20 కేసులు నమోదు

## - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



సూర్య-గోదావరిఖని

మహిళా, శిశు సంక్షేమ, శిశు సంరక్షణ, పోలీసు, రెవెన్యూ, విద్య, వైద్య కార్మిక తదితర శాఖలకు చెందిన అధికారుల సమన్వయంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్-XII కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌కు ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ యేడాది జనవరి 1 నుండి 31వ తేదీ వరకు కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-XII కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో మొత్తం166 మంది బాలబాలికలను గుర్తించినట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో 30 మంది బాలురు 18 మంది బాలికలను గుర్తించి ఐదు కేసులు నమో దు చేయడం జరిగిందని, మంచిర్యాల జిల్లా పరిధిలో 93 మంది బాలురు, 25 మంది బాలికల ను గుర్తించి 15 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ముందుకు వెళ్లాలని అప్పుడే సమాజంలో బాల కార్మికులు అనే వారు ఉండరని చెప్పుకొచ్చారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు గానీ, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గానీ, లేదా తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సీపీ ప్రజలను కోరారు. బాల కార్మికులతో పనులు చేయించే వారి పట్ల చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

# సోషల్ టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన విద్యార్థులు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో ఓఎంఆర్ పద్ధతిలో 100 మార్కులకు నాలుగు విభాగాల్లో విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలను మరియు ధ్రువీకరణ పత్రాలను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఈఓ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శారద మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడంలో సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. పదవ తరగతి నుండే విద్యార్థుల్లో పరీక్షలు పట్ల మక్కువను, ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిస్తేనే వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. పరీక్షలు పట్ల భయం పోయే విధంగా ఉపాధ్యాయులు ప్రయత్నిస్తే విద్యార్థులు ఎంతో బంగారు భవిష్యత్తును అందుకుంటారని వారు ఉపాధ్యాయులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి మరియు అకాడమిక్ క్వాలిటీ కోఆర్డినేటర్ పీఎం షేక్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు చైర్మన్ హనుమంతు, సోషల్ ఫోరం సలహాదారు రాగినేడు పాఠశాల జిహెచ్‌ఎం ఆగయ్య, అప్పన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్టు పురుషోత్తం, టిఎస్ఎస్టిఎఫ్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ముద్రబోయిన కుమారస్వామి, భాస్కర్ గడ్డం రాజనర్సు, కొండం శ్రీనివాసరెడ్డి, గుర్రం గంగారెడ్డి, మూల శ్రీనివాస్, రామచంద్రన్, పట్టెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# న్యూ పోస్టల్ ఫ్రాంచైజీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పెద్దపల్లి పోస్టల్ డివిజన్ పరిధిలో స్పీడ్ పోస్ట్,పార్సెల్,అంతర్జాతీయ మెయిల్ సేవల బుకింగ్, పిక్-అప్, డెలివరీ సేవలను మరింత విస్తృతం చేసేందుకు భారత పోస్టల్ శాఖ శ్రీకారం చుట్టింది. అధునాతన APT 2.0 సాంకేతికత ద్వారా ఈ సేవలను అందించేందుకు కొత్త పోస్టల్ ఫ్రాంచైజీల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు భారత పోస్టల్ శాఖ అధికారిక వెబ్‌సైట్ indiapost.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనీ తెలిపారు. వయస్సు 18 సంవత్సరాలు పైబడి కనీసం ఇంటర్మీడియట్ (కేవలం డెలివరీ సేవల కోసం అయితే 10వ తరగతి ఉత్తీర్ణత), ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి, ఈ పథకం ద్వారా కమిషన్ ఆధారిత ఆదాయం ప్రోత్సాహకాలు లభిస్తాయి అని వివరించారు.వివరాలకు సమీప పోస్టాఫీస్ గాని లేదా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసు కార్యాలయములో సంప్రదించాలని తెలిపారు.

# వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

## - సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

సూర్య, సెంటినరీ కాలనీ



గ్రామాల్లో వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ-పివిరావు కోరారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ హెల్త్, శానిటేషన్, న్యూట్రిషన్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ, జనన సురక్ష యోజన పై ఆవశ్యకత కల్పించడం జరిగింది. కుష్టు వ్యాధి ,టీబీ వ్యాధుల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ కె. పుష్పవతి, ఎం.ఎల్.హెచ్.పి కర్రవుల నవ్య శ్రీ,ఏఎన్ఎం మన్నాల రాణి,ఆశా వర్కర్లు మేడ. స్వరూప పంజా శాంతా, గడ్డం సునీత పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరం ప్రారంభం

సూర్య-పెద్దపల్లి రూరల్



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం ద్వారా నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పేర్క రిబ్కా-సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు పరీక్షలు నిర్వహించి ఇంజెక్షన్లు వేశారు. ఈ కార్యక్రమంలో రాగినేడు పశువైద్య అధికారి అఖిల్ రాజ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

సూర్య - పెద్దపల్లి రూరల్



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పిడుగు హరీష్ ఆర్మీలో పనిచేసి 31 జనవరి 2026న ఉద్యోగ విరమణ పొంది స్వగ్రామానికి సోమవారం చేరుకున్నాడు. ఈసందర్భంగా ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు ఘన స్వాగతం పలికారు. 15 మార్చి 2010 నుండి 31 జనవరి 2026 వరకు భారత సైన్యంలో విధులు నిర్వహించాడు. సైన్యంలో పని చేసి ఇంటికి చేరుకున్న హరీష్‌కు కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. పలువురు స్నేహితులు, గ్రామస్థులు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

# నీటిపారుదల శాఖ ఫోరం సర్వసభ్య సమావేశము

## - ఫోరం నూతన జిల్లా కమిటీ నియామకం

**సూర్య, తిమ్మాపూర్**



ఎల్ఎండి కాలనీ యందు ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశానికి రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, TNGOs రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,జిల్లా చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, నీటి పారుదల రాష్ట్ర కన్వీనర్ సంఘం లక్ష్మణ రావు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం 2026 నుండి 2029 పదవీ కాలానికి గాను ఫోరం ఎన్నికలకు టీఎన్జీవో ట్రెజరర్ జిల్లా కిరణ్ ఎలక్షన్ ఆఫీసర్గా వ్యవహరించి ఎన్నికల నిర్వహించగా అధ్యక్ష కార్యదర్శులతో సహా అన్ని పదవులకు గాను సింగిల్ సెట్ నామినేషన్ వచ్చినందున ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఫోరం నూతన జిల్లా అధ్యక్షులుగా జి రమేష్, జిల్లా కార్యదర్శిగా వి ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్గా డీ ధనలక్ష్మి, కోశాధికారిగా ఎండి అస్గర్ అలీ, కే నరేష్, ఆర్ రాధా, ఎండి ఖలీల్ ఖాన్, ఎస్ రవీందర్ రెడ్డి, పి శ్రీనివాస్, జె శ్రీనివాస్, పి అశోక్ రెడ్డి, జయ, భూమేశ్వర్, టీ భార్గవి, కే జితేందర్ రెడ్డి, యు శ్రీనివాస్, కే లచ్చయ్య, ఎల్ తిరుపతిరెడ్డి, పి శ్రీనివాస్, ఎస్ రాజేశం, ఎస్ రాజ్ కుమార్, పి అశోక్, పి లక్ష్మణ్, బి వెంకటరమణ, పి సురేందర్, ఎస్ జగదీష్, డి రవీంద్ర స్వామి, వి రాజమల్లు, డి మహేష్, కే లావణ్య, ఎండి ఖదీర్, జి తిరుపతి ఎన్నికయ్యారు.ఇట్టి కార్యక్రమంలో శంకర్, నాగేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పోలు కిషన్, నాగరాజు, రాగి శ్రీనివాస్, హరికృష్ణ, సందీప్, హరిమేందర్ సింగ్, ఒంటెల రవీందర్ రెడ్డి, రామస్వామి, రాజయ్య, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీని ఓడించండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి - రెండు రోజుల్లో తాము మద్దతిచ్చే పార్టీపై నిర్ణయం

**సూర్య, జమ్మికుంట**



మున్సిపల్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ పార్టీ అభ్యర్థులను ఓడించాలని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎజెండా నాయకులను గెలిపించుకుంటే వార్డుల అభివృద్ధి జరుగుతుందన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 22వ వార్డులో తమ పార్టీ అభ్యర్థి వడ్లూరి దివ్య కిషోర్ బరిలో ఉన్నారని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ఓటర్లను కోరారు.తాము పోటీ చేయని చోట ఏ పార్టీకి మద్దతు ప్రకటించాలో రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి ఆదివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో పేద మధ్యతరగతి వర్గాలకు ఒరిగింది ఏం లేదని సబ్ కా సాత్,సబ్ కా వికాస్ మాటలకే పరిమితమని, కార్పొరేట్ కే సాత్ కార్పొరేట్ కా వికాస్,అన్న చందంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని. విద్య, వైద్యం వ్యవసాయ రంగాలకు అరకొర నిధులు కేటాయించి నిర్లక్ష్యం చేశారని, ధరల నియంత్రణ, బడ్జెట్ లో ప్రస్తావన లేదని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు పై ఆశగా ఎదురుచూసిన మధ్యతరగతి ఉద్యోగులకు నిరాశ ఎదురయిందని తెలిపారు.ఉపాధి అవకాశాలు కల్పించడానికి, బలహీన వర్గాలకు ఉపశమనం కలిగించేలా బడ్జెట్లో నిర్మాణాత్మక సంస్కరణలు లేవని తెలిపారు. దేశ ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించిందన్నారు.దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి అభివృద్ధికి ఎలాంటి చర్యలు లేవన్నారు. సామాజిక భద్రతలో భాగంగా నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించి కొత్తగా విబిజి రాంజీ పథకాన్ని తీసుకొచ్చిందని బడ్జెట్లో ఈ పథకానికి తగినంత నిధులు కేటాయించలేదన్నారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బడ్జెట్లోప్రతి సంవత్సరం నిధులు కోత పెడుతూ వస్తుంది.దేశవ్యాప్తంగా కూడు, గూడు, గుడ్డ లేని కోట్లాదిమంది ప్రజలు నేటికీ ఉన్నారని వారందరికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మోదీ ప్రభుత్వం పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపాదన మొత్తం కూడా సంపన్నులకు, కార్పొరేట్లకు పప్పు బెల్లాల్ల దోచిపెడుతుంది.11 సంవత్సరాల పాలనలో విద్యను వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ ఎదురయింది. అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని ఉదాహ రిస్తున్నాయన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న బిజెపిని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, బాసిర సంపత్ రావు, గడ్డం శోభన్, సాగర్ల కుమార, కొంగ్ర కాంతి, భోగం రాజు పాల్గొన్నారు.

# సిరిసేడు పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం సిరిసేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహ దారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సీఎం కప్ క్రీడలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. వాలీబాల్ లో మొదటి విజేతగా ఇల్లందకుంట, ద్వితీయ స్థానంలో సిరిసేడు జట్టు నిలిచిందని, ఖోఖో లో సిరిసేడు జట్టు మొదటి విజేతగా, ఇల్లందకుంట ద్వితీయ స్థానంలో, కబడ్డీ లో ఇల్లందకుంట మొదటి స్థానం, మల్యాల ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, తహశీల్దార్ భాస్కర్,ఎంపీడీవో రాజేశ్వర్ రావు,మండల విద్యాధికారి రాములు నాయక్, సిరిసేడు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల-కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ఎంసి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.



# హిమ్మత్నగర్లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

## - ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని హిమ్మత్నగర్ గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ – బిసిటి నవక్రాంతి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, సొంతంగా జీవనోపాధి పొందేలా చేయడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు వెల్లడించారు.మహేందర్ (బిసిటి అడ్మిన్ మేనేజర్) మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు బిసిఐ ప్రాజెక్ట్ నిరంతరం కృషి చేస్తోందని, ఈ కుట్టు శిక్షణ వారిని స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తుందని తెలిపారు.సౌజన్య (బిసిఐ జెండర్ మేనేజర్) మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ, సొంత నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో పురుషులతో సమానంగా శ్రమిస్తున్న మహిళలు, నిర్ణయాధికారంలో కూడా కీలక పాత్ర పోషించాలని ఆమె ఆకాంక్షించారు.జడల శ్రీకాంత్ (గ్రామ సర్పంచ్) తమ గ్రామంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిసిఐ అడ్మిన్ మేనేజర్ మహేందర్, జెండర్ మేనేజర్ సౌజన్య, గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, గ్రామ పాలకవర్గ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య, తిమ్మాపూర్**



ప్రజా సంక్షేమం లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరపున ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పలకరించారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు.ప్రజలు పాలకుల అభివృద్ధిని విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమిటో చేసి చూపించిందన్నారు.అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి గురించి తెలియని వారు ఈ డివిజన్లో ఉండరని, మల్లారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా నుండి లింగారెడ్డికి డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న కాటిపల్లి లింగారెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగంలో డాక్టరేట్ లభించింది. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో ఆర్థిక సాంకేతిక సేవల వినియోగము అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం, కామర్స్, మేనేజ్ మెంట్ విభాగము ప్రొఫెసర్ కనుకుంట్ల శంకరయ్య ఆధ్వర్యంలో లింగారెడ్డి పరిశోధన పూర్తి చేశారు. కాగా సోమవారం యూనివర్సిటీలో పరీక్షల నియంత్రణ విభాగం లింగారెడ్డికి వాణిజ్య శాస్త్రంలో పి.హెచ్.డి ని ప్రకటించారు. ఉస్మానియా నుండి పి.హెచ్.డి పొందిన లింగారెడ్డిని ఉస్మానియా ఆచార్య బృందం ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ పాట్రిక్, ప్రొఫెసర్ శేఖర్, ప్రొఫెసర్ చెన్నప్ప, ప్రొఫెసర్ శ్రీనివాస రావు, ప్రొఫెసర్ శ్రీనివాస్లు అభినందించగా తోటి అధ్యాపకులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# సిఎం కప్ మండల స్థాయి క్రీడల ప్రారంభం

**సూర్య, శంకరపట్నం**



కేశవపట్నంలోని ఉన్నత పాఠశాల మైదానంలో సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం మాన కొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలిపింక్ క్రీడల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆయన కబడ్డీ, వాలీబాల్ పోటీలను పరిశీలించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు క్రీడాస్ఫూర్తితో సాగాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో
# జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష

**సూర్య కరీంనగర్**



జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీలు కరీంనగర్‌లోని సాన్వి జూనియర్ కాలేజ్ నందు నిర్వహించబడినది. రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షుల వారి సూచనల మేరకు పాఠశాల మండల స్థాయిలో పోటీలు నిర్వహించబడినది. ఆ తర్వాత జిల్లాలోని 16 మండలాల నుండి జడ్.పి.హెచ్.ఎస్ విభాగం మోడల్ స్కూల్ కేజీబీవీ భాగాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శాన్వి విద్యాసంస్థల చైర్మన్ మునీందర్ సహకరించారు. ఇందులో జడ్.పి.హెచ్.ఎస్ విభాగం నుండి ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ కొత్తపల్లికి చెందిన కుతిజా బేగం, ద్వితీయ జడ్.పి.హెచ్.ఎస్ చామనపల్లికి చెందిన ఎస్ చందు, తృతీయ బహుమతి జెడ్పిఎస్ చెల్పూరికి చెందిన పి విశ్వేస్ ఎంపికయ్యారు. మోడల్, కేజీబీవీ విభాగం నుండి ప్రథమ బహుమతి టీజీఎంఎస్ ఎలగందల్‌కు చెందిన కే సాత్విక్, ద్వితీయ బహుమతి టీజీఎంఎస్ పోచంపల్లికి చెందిన బి.అలేఖ్య, తృతీయ బహుమతి టీజీఎంఎస్ రుక్మాపూర్‌కు చెందిన ఏ.గౌతమి ఎంపికైనారు. డిసిఈబి,సెక్రటరీ భగవంతయ్య ప్రశ్నపత్రాన్ని విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యే విధంగా కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా ఫోరం జిల్లా శాఖను అభినందించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బి. తిరుపతి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కుమారస్వామి, కోశాధికారి పుల్లూరి రవీందర్, ఉపాధ్యక్షులు ముంతాజ్ ఫాతిమా, రాష్ట్ర బాధ్యులు అవధూత శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కిరణ్ అండ్ సంపత్ ముల్కల కుమార్, శివకుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి

**- ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి**

**సూర్య తిమ్మాపూర్**



కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాల్లో అందరూ చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో
## రాష్ట్ర స్థాయి విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డుల ప్రదానం

**సూర్య కరీంనగర్**



పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 3000 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ప్రతి తరగతిలో మొదటి బహుమతి రూ.20,000, రెండవ బహుమతి రూ.15,000, మూడవ బహుమతి రూ.10,000, ఇతర బహుమతులతో కలిపి మొత్తం సుమారు రూ.4 లక్షల నగదు పురస్కారాలను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా డా. ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితం, సైన్స్ ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బరిలో బీ.ఆర్.ఎస్.లో ఆశావహుల మధ్య భారీ పోటీ

**- బుజ్జగిస్తున్న నాయకులు**

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు బిఆర్ఎస్ పార్టీలో ఆశావహుల మధ్య భారీ పోటీ ఏర్పడింది. ఒక్కొక్క డివిజన్ నుంచి ముగ్గురు నలుగురు చొప్పున కార్పొరేటర్ టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఈ పోటీని నివారించి పార్టీ తరపున ఒక్కరు మాత్రమే ఎన్నికల బరిలో నిలిచే విధంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ, కరీంనగర్ కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల పార్టీ ఇన్చార్జి బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఒకవైపు, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీఆర్, మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణ్ రావు మరో వైపు రంగంలో దిగారు. పార్టీ తరపున ఒక్కరే కార్పొరేటర్ బరిలో ఉండేలా బుజ్జగింపులు చేస్తున్నారు. కీలక సమయంలో పోటీ నివారించి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు వారు వ్యూహాన్ని రచించారు. అందులో భాగంగా పార్టీలోనే పోటీని నివారించి అందరూ ఐక్యమత్యంతో మున్సిపల్ ఎన్నికలను సవాల్‌గా తీసుకొని గెలుపొందేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని వారు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.



## బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలో టివిఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ అదుపుతప్పి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. కాచాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి (50) వ్యక్తిగత పనుల నిమిత్తం కాచాపూర్ నుంచి కేశవపట్నం వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. కేశవపట్నం ఆల్ఫ్రెడ్ నోబెల్ స్కూల్ ఎదుట మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో శ్రీనివాస్ రెడ్డి రోడ్డుపై పడిపోయారు. ఈ ఘటనలో ఆయన తలకు బలమైన గాయం అయినట్లు సమాచారం. విషయం గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎల్లమ్మ పట్నాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రామడుగు మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామంలో ఈనెల మూడు, నాలుగు తేదీలలో జరుగు ఎల్లమ్మ పట్నాల సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును వెంకట్రావుపల్లి గౌడ సంఘం నాయకులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం శంకర్, రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవాజి హరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కత్తి మధు గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ చొప్పదండి అనిల్, వేణు, గౌడ సంఘం నాయకులు దైవల తిరుపతి గౌడ్, పొన్నశ్రీ మహేష్ గౌడ్, ఏపూరి శ్రీధర్ గౌడ్, నేరెళ్ల సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి యం.డి. అజీమ్ రాజీనామా

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న యం.డి. అజీమ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు రాజీనామా లేఖను పంపించారు. 2014 నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, పార్టీ కష్టకాలంలోనూ అట్టడుగు స్థాయిలో బలోపేతానికి కృషి చేశానని, 2020 మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశానని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో తనకు బి-ఫారమ్ నిరాకరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. టికెట్ కేటాయింపులో మత పరమైన ఓట్ల లెక్కింపులు ప్రాతిపదికగా తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ లౌకిక సిద్ధాంతాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. అలాగే పార్టీ కోసం దీర్ఘకాలంగా పని చేసిన యువ నాయకులను పక్కనబెట్టి ఇటీవల పార్టీలో చేరిన వారికి టికెట్ ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఈ పరిస్థితుల్లో న్యాయం జరగలేదన్న భావనతోనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు యం.డి.అజీమ్ స్పష్టం చేశారు.

## యూరియా కొరత తీర్చాలి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలో యూరియా కొరత తీర్చాలని సిపిఐ నాయకులు అన్నారు. గన్నేరువరం మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ మండలంలో రైతులకు సరిపడే యూరియా లేక ఇబ్బందులు పడుతున్నారని ఆన్ లైన్‌లో యూరియా బుకింగ్ చేసుకోవాలని అధికారులు చెప్పుతున్నారని కానీ చాలామంది రైతులకు చదువు రాక అవస్థలుపడుతున్నారు అని వారు ఎలా బుకింగ్ చేస్తారు అని అన్నారు. ప్రతి గ్రామంలో యూరియా కొరత ఉందని యూరియా ఎప్పుడు వస్తుందో అని రైతులు ఎదురు చూస్తున్నారని అని అన్నారు. ప్రతి గ్రామంలో మాత్రం బెల్ట్ షాపులు విచ్చల విడిగా ఉన్నాయి వాటి దగ్గర మాత్రం లిక్కర్‌కు కొరత లేదు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు సరిపడే యూరియాను తెప్పియాలని అన్నారు. లేని పక్షంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ను ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, మండలం సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, గ్రామ కార్యదర్శి బోయిని మల్లయ్య, గ్రామ సహాయ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి, నాయకులు ఎండీ నాయ్యిమ్, న్యత కొమురయ్య, బుట్ల భాస్కర్, రాపోలు రాయమల్లు, కల్లెం రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మూడు గంటల్లోపు నామినేషన్ ఉపసంహరణ

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్‌లు వేసిన అభ్యర్థులు మంగళవారం మధ్యాహ్నం 3గంటల వరకు ఉపహరించుకునేందుకు అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు రేపు మధ్యాహ్నం 3గంటల లోపు పలు పార్టీల పేరున నామినేషన్ వేసిన వారు మున్సిపల్ కార్యాలయంలో బిఫాం సమర్పించాలని ఆయన అన్నారు. నామినేషన్ ఉపసంహరించుకునే వారు మధ్యాహ్నం 3గంటల లోపు ఉపసంహరించుకోవాలని ఆయన తెలిపారు. రిజెక్ట్ అయిన మూడు నామినేషన్లు డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆమోదానించినట్లు ఆయన తెలిపారు. మొత్తము అభ్యర్థులు 209 కాగా, రేపు మధ్యాహ్నం అనంతరం నామినేషన్ వేసిన అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ తొగరు సదానందం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిపి, మాజీ కౌన్సిలర్ తొగరు సదానందం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, గూడూరి స్వామి రెడ్డి, కాజీపేట శ్రీనివాస్, ఖాలిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

# బి ఫాం ల కోసం ఉత్కంఠ....!!

## - అధిష్టానంపై ఒత్తిడి - ఒకవైపు బుజ్జగింపులు, మరోవైపు ప్రయత్నాలు

**సూర్య, హుజురాబాద్**

మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం ముగిసిన తర్వాత అసలు ఘట్టం మిగిలి ఉంది. ఒకవైపు రెబల్ అభ్యర్థులను బుజ్జగిస్తూ బీఫామ్ వచ్చేలా తీవ్ర ప్రయత్నాలు చేస్తూ ఆశావాహులు అధిష్టానంపై ఒత్తిడి చేస్తుండడంతో పోటీదారులలో ఎవరికి బీఫామ్ వస్తుందో తెలియక పోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇలాగైనా ఈసారి కౌన్సిలర్ కావాలనే ఉద్దేశంతో ఉన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల్లో అధిష్టానం తమకే టికెట్టు ఇస్తుందని భావించి ఇన్నాళ్లు వార్డులో ప్రచారం చేసుకొని తీరా ఎన్నికలు ప్రకటించేసరికి రిజర్వేషన్ల మార్పు పలువురికి గుదిబండల మారింది. వీటన్నిటిని దాటుకొని తీరా నామినేషన్ వేసిన తర్వాత అదే టికెట్లు ఆశించిన మరికొంత మంది సైతం నామినేషన్లను దాఖలు చేయడంతో అసలు కథ మొదలైంది. ఒక్కొక్క పార్టీ నుండి ఒక వార్డుకు ఒకరి కంటే ఎక్కువ మంది నామినేషన్ వేయడంతో ఎవరికి బీఫామ్ వస్తుందో అనే ఆందోళన ఆశావాహుల్లో నెలకొంది. కొంతమంది తమ పార్టీ నుండి రెబెల్ గా నిల్చున్న వారిని పోటీ నుండి విరమింప చేసేందుకు గాను వారికి తెలిసిన గాడ్ ఫాదర్స్ ద్వారా బుజ్జగింపులు చేయిస్తున్నారు. అయినా లొంగకపోతే వేరే నామినేటెడ్ పోస్టు ఇప్పిస్తామని చెబుతున్నారు. మరికొంత మంది అధిష్టానం పై తీవ్ర ఒత్తిడీలు తీసుకొని వస్తున్నారు. వివిధ నాయకుల నుండి ఫోన్స్ చేయిస్తున్నారు. పోటీ నుండి తప్పుకుంటే నీ ఖర్చులు ఇస్తాము... ఎన్నికల్లో మాకు మద్దతు ఇవ్వాలని ప్రతిపాదనలు తీసుకొస్తున్నారు.



**- వేచి చూస్తున్న వైఖరితో అధిష్టానం...**

ఒక్కొక్క స్థానానికి ఇద్దరికి పైగా నామినేషన్లు దాఖలు చేసిన వారిని బుజ్జగించడానికి



ప్రయత్నం చేసిన వినకపోతే బి ఫామ్ ఇవ్వడకుండా వేచి చూసే ధోరణిలో అధిష్టానం ఉంది. ముందే టికెట్ ప్రకటిస్తే రెబెల్ గా వేసినవారు మరింత రెచ్చిపోయి పార్టీకి నష్టం కలిగే చర్యలు చేస్తారని భావించి బీ ఫామ్ మంగళవారం సాయంత్రంలోగా నేరుగా అధికారులకు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్ మున్సిపల్ లో 30 స్థానాలకు గాను 187 మంది నామినేషన్ మీద కాంగ్రెస్ నుండి 53 మంది, బిఆర్ఎస్ నుండి 39 మంది, బిజెపి నుండి 48 మంది, బిఎస్పి నుండి 2, స్వతంత్ర అభ్యర్థులు 25 మంది, ఇతర రాజకీయ పార్టీల నుండి 9 మంది నామినేషన్లు వేశారు. రెండు రోజుల్లో ఒక్కరు కూడా నామినేషన్లను ఉపసంహరణ చేసుకోకపోవడంతో వివిధ పార్టీల అధిష్టానం మరింత జాగ్రత్తగా ఆలోచన చేస్తుంది. కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం అన్న చందంగా మారింది. ఏది ఏమైనా ఎవరికి బీఫామ్ వస్తుందోనని అభ్యర్థుల్లో ఉత్కంఠ మాత్రం మంగళవారం మధ్యాహ్నం వరకు ఉంటుంది.

# సమన్వయంతో రాజన్న జాతరను విజయవంతం చేయాలి

## - పకడ్బందీగా శివరాత్రి ఏర్పాట్లు పూర్తి చేయాలి - భక్తులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలి

## - సమన్వయ సమావేశంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహాశివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జాతర కమిటీ చైర్‌పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌లతో కలిసి వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారం రోజుల్లోగా అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. వేములవాడ ప్రధాన రహదారులు, హెలిప్యాడ్



వద్ద బారికేడింగ్ పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా 600 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాలు, క్యూ లైన్లు, పార్కింగ్ స్థలాల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య కార్మికులు పనిచేయాలని, నిరంతరం తాగునీటి సరఫరా ఉండేలా మిషన్ భగీరథ అధికారులు చూడాలని సూచించారు. జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, క్యూ లైన్లలో తాగునీటిని స్టీల్ గ్లాసుల ద్వారానే అందించాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కేంద్రాల్లో అంబులెన్స్‌లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, వాలంటీర్లను సిద్ధం చేయాలన్నారు. ఎస్పీ మహేష్ బీ గితే మాట్లాడుతూ, జాతరలో ట్రాఫిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పవిత్రమైన ఈ వేడుకను భక్తులు క్షేమంగా జరుపుకునేలా ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓలు రాధాబాయి, వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు....

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

## - మున్సిపల్ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన,



స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు .పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్‌లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో




చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో "ఇంటి దొంగలు"...

## - గోప్యంగా ఉండవలసిన సమాచారం లీకులు...

## - లీకు వీరులు..?

## - కలెక్టర్కు అటాచ్ చేయనున్న తహసిల్దార్....

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో లీకు వీరులు ఎవరు అనే ప్రశ్న మండల డిప్యూటీ తహసిల్దార్, మండల తహశీల్దార్,జిల్లా కలెక్టర్ వరకు వారి మదిని తొలుస్తుంది.ఇంటి దొంగను ఈశ్వరుడైనా దొరక బట్టలేడు అనుకున్నారు కావచ్చు.కానీ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎం జరుగుతుంది..?ఎప్పటికప్పుడు సమాచారం ఇతర వ్యక్తులకి ఎలా చేరుతుంది అనే సందేహం మండలంలో చర్చనీయమైంది.ఒకటి లేదా రెండు రోజుల్లో మండల తహశీల్దార్ జిల్లా కలెక్టర్కు అటాచ్ చేయనున్నట్లు సమాచారం.మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే కొంతమంది అధికారులు ఆఫీసులో గోప్యంగా ఉంచే సమాచారాన్ని ఇతరులకు చేరవేస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని సమాచారం.తహశీల్దార్ కు తెలియకుండా సమాచారం మొత్తాన్ని ఇతర వ్యక్తులకు ఏదో విధంగా తనకు తెలియకుండా అందిస్తూ లీకు వీరులుగా మారి రికార్డు సృష్టిస్తున్నారని సమాచారం.ఇలా సమాచారంను బయటకు అందించడంతో సమాచారం తెలుసుకున్న వ్యక్తులు ఆర్టిఐ పెట్టి ముందస్తుగా సమాచారం పొందుతుందన్నారు.కార్యాలయం లో పనిచేస్తున్న కొంతమంది అధికారుల పై ఎప్పటికప్పుడు కలెక్టర్కి రిపోర్ట్ ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# సిరిసిల్లలో 1.30 లక్షల నగదు స్వాధీనం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**


మున్సిపల్ ఎన్నికల తనిఖీల్లో భాగంగా సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద పోలీసులు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు.



కర్ణాటకకు చెందిన మోహిత్ కుమార్ అనే వ్యక్తి తన కారులో (ఖా40 చీ 4315) సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 1,30,000 నగదును ఎస్ ఎస్ టి చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ బృందం గుర్తించింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, నిబంధనల ప్రకారం నగదును సీజ్ చేసి దర్యాప్తు చేపట్టినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలపై నిఘా ఉంచామని, ఆధారాలు లేకుండా నగదు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



**మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శ్రీ మహా శక్తి దేవాలయంలో ఎన్నికల ప్రచార వాహనాలను పూజ చేసి ప్రారంభించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

# ఎన్నికల రోజున ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

## - ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎన్నికల రోజున ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అని ఎన్నికల జనరల్ అబ్సర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్‌తో కలిసి పరిశీలించి పలు అంశాల మీద ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, డైరీ నింపడం, అన్ని ఫార్మ్లు ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు సూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, నోడల్ అధికారులు రాము, రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, మున్సిపల్ కమిషనర్‌లు, టిపోటిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా భీమేశ్వర కళ్యాణం

## - అధిక సంఖ్యలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన భీమేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇట్టి జాతర వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం రాత్రి శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అర్చకులు మునుగోటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య,మేళ తాళాల నడుమ,భక్తుల భగవాన్ నామ స్మరణ మధ్య భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది.ఇట్టి కళ్యాణ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి దర్శన నిమిత్తం ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు తమ మొక్కులు చెల్లించుకోవడానికి బారులు తీరారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు,దాతలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భీమన్న యూత్ సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## - బీఆర్ఎస్ నేత చలిమెడ లక్ష్మీ నరసింహారావు

## - గ్రీన్ ఇండియా ఛాలెంజ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, వేములవాడ**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత జోగినపల్లి సంతోష్ కుమార్ స్వయంగా తాను కెమెరాలో బంధించిన పక్షుల చిత్రాలను కలిపిన నూతన క్యాలండర్లను వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చలిమేడ లక్ష్మీ నరసింహారావుకి పార్టీ ఆఫీసులో అందజేశారు.ఈ సందర్భంగా చలిమెడ లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమం చేపట్టి కోట్లాది మొక్కలు నాటడమే కాకుండా ప్రతి ఒక్కరితో నటిస్తూ తన వంతుగా తోడ్పడుతున్నారన్నారు. అందులో భాగంగా తను స్వయంగా తీసిన పక్షుల చిత్రాలతో కూడిన క్యాలండర్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ విద్యార్థులకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సాహం

**సూర్య కోరుట్ల**



నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్సెస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం మరియు మోటివేషన్ అందించేందుకు ప్రత్యేకంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ట్రస్ట్ ప్రతినిధులు పరీక్షలపై భయం వదిలి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి చదివితే విజయం తప్పక సాధ్యమని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను నిరూపించే అవకాశం ఇదేనని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్‌చార్జ్ సుమ తిపిరి, కోఆర్డినేటర్ వినీత, గ్రామ సర్పంచ్ భూమేశ్వర్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.

# గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7గురు అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదు లపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# రైతులకు అందుబాటులో యూరియా ఎరువుల కొనుగోలు యాప్

**సూర్య, వేములవాడ**




రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా ఎరువుల కొనుగోలు యాప్ అందుబాటులోకి వచ్చింది. ఇకపై ఎవరైన రైతులు యూరియా కొనుగోలు చేయాలంటే ఖచ్చితంగా ఎరువుల యాప్ ద్వారానే తమకు కావాల్సిన యూరియా సంచులు ముందుగా బుకింగ్ చేసికోవాలి.ఈ యాప్ లో జిల్లాలోని మొట్టం ప్రభుత్వ మరియ్ ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న మొట్టం యూరియా సంచులు కనబడును. రైతులు తమకు నచ్చిన డీలర్ నందు అనగా ఏదైన మండలములో లేక తన సొంత మండలములో యూరియా కొనగోలు చేయవచ్చు. ఇట్టి యాప్ గురించి సంబందిత డీలర్ లేద ప్యాక్స్ సహాకార సొసైటీ వద్ద సలహా కేంద్రం మరియు యాప్ పైనా సంబందిత వ్యక్తిని ఉంచడం జరిగింది. కావున రైతులూ ఇట్టి అవకాశన్ని సద్వినియోగం చేసుకోగలరు. యాప్ లింక్ ఇవ్వడం జరిగింది. ఇది గూగుల్ ప్లే స్టోర్‌ల కూడ లభించును. వేములవాడ సొసైటీలో రైతులకు యూరియా యాప్ గురించి వివరించి, యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసి అందజేశారు.

# ఓయూ నుండి కామర్స్‌లో పిహెచ్డి పొందిన లింగారెడ్డి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన కాటిపల్లి లింగారెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి కామర్స్‌లో పిహెచ్డిని ప్రకటించారు. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో ఆర్థిక సాంకేతిక సేవల వినియోగము అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగము ప్రొఫెసర్ కనుకుంట్ల శంకరయ్య ఆధ్వర్యంలో లింగారెడ్డి ఈ పరిశోధన పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగం వారు సోమవారం లింగారెడ్డికి వాణిజ్య శాస్త్రంలో పీహెచ్డీని ప్రకటించారు.లింగారెడ్డి ప్రస్తుతం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి వాణిజశాస్త్రంలో, ప్రపంచంలో అత్యున్నత అకాడమిక్ డిగ్రీ అయిన పిహెచ్డి పొందిన లింగారెడ్డిని ఉస్మానియా ఆచార్య బృందం ప్రొఫెసర్ కృష్ణ చైతన్య,ప్రొఫెసర్ పాట్రిక్, ప్రొఫెసర్ శేఖర్, ప్రొఫెసర్ చెన్నప్ప, ప్రొఫెసర్ శ్రీనివాసరావు,ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు సహచర అధ్యాపకులు, మిత్రులు, విద్యార్థులు ఈ సందర్భంగా అభినందించారు.

# యధావిధిగా ప్రతిమ హాస్పిటల్ ఉచిత బస్సు

**సూర్య, సెంటినరీ కాలనీ**




మంథని పరిసర ప్రాంత ప్రజలకు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు ప్రతిమ హాస్పిటల్-కరీంనగర్ ఉచిత బస్ యధావిధిగా నడుపబడుతుందని, కావున హాస్పిటల్ యొక్క ఉచిత బస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం తెలిపారు. ప్రతి సోమవారం మంథని నుండి హాస్పిటల్‌కు వెళ్లి సాయంత్రం మంథనికి, మంగళవారం కమాన్ పూర్ నుండి హాస్పిటల్‌కు వెళ్లి సాయంత్రం కమాన్ పూర్‌కు, బుధవారం మంథని ముత్తారం నుండి హాస్పిటల్‌కి వెళ్లి సాయంత్రం మంథని ముత్తారం వరకు, గురువారం మంథని, గుంజపడుగు నుండి హాస్పిటల్‌కి వెళ్లి సాయంత్రం గుంజపడుగు, మంథని వరకు, శుక్రవారం మంథని నుండి హాస్పిటల్‌కి వెళ్లి సాయంత్రం మంథని వరకు, శనివారం తాడిచర్ల నుండి హాస్పిటల్ కు వెళ్లి తిరిగి సాయంత్రం తాడిచర్లకు నడుపబడుతాయని తెలిపారు. హాస్పిటల్ వచ్చే వాళ్ళు రేషన్ కార్డుతో పాత ఓపీ కార్డులను తీసుకొని రావాలని సూచించారు.మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం సెల్ నెం: 9705309496కు సంప్రదించాలని తెలిపారు.

# గ్రామాలకు రహదారులను అనుసంధానం చేయడమే ధ్యేయం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి

**సూర్య, ఇల్లంతకుంట**

అన్ని గ్రామాలకు రహదారులకు అనుసంధానం చేస్తూ ,వాటిని చదును చేసి వాహనదారులకు మంచి రహదారులను అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు, ముస్కానీపేట సర్పంచ్ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముస్కాన్ పేట- తాళ్లపల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారిని ఉపాధి హామీ ద్వారా వేసేందుకు పనులను ప్రారంభించారు. రెండు గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఉపాధి హామీ ద్వారా చదును చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పెల్లి గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రచన వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎలుక రామస్వామి, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నుండే యూరియా బుకింగ్

## - కొత్త యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ...!

సూర్య, వీణవంక

రైతులకు ఎరువుల కొరత లేకుండా, పారదర్శక మైన రీతిలో యూరియాను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎరువుల కోసం దుకాణాల వద్ద వేచి చూడాల్సిన అవసరం లేకుండా నేరుగా 'ఎరువుల బుకింగ్ యాప్' ద్వారా ఇంటి నుండే యూరియా బుక్ చేసుకునే వెసులుబాటును కల్పించింది. వ్యవసాయ కమిష నర్ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి పంట సీజన్‌కు సంబంధించి యూరియా పంపిణీలో ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించింది. రైతు పట్టాదారు పాస్ బుక్‌లోని భూమి విస్తీర్ణం



ఆధారంగానే యూరియా బస్తాలను కేటాయి స్తారు. ఒక ఎకరా వరి పంటకు 2.5 బస్తాలు, మొక్కజొన్నకు 4 బస్తాల చొప్పున పంట కాలం మొత్తానికి సరిపడా కోటాను కేటాయించారు. ఈ సీజన్‌లో ఇప్పటికే కొనుగోలు చేసిన బస్తాలను మినహాయించి, మిగిలిన బస్తాలను మాత్రమే యాప్ ద్వారా రైతులకు అందిస్తారు. ఇప్పటికే కోటా కంటే ఎక్కువ తీసుకున్న వారికి అదనపు బస్తాలు ఇవ్వబడవు. యూరియా కొనుగోలు చేసే సమయంలో రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, యాప్ లో నమోదైన విస్తీర్ణ వివరాలను దుకాణదారులకు చూపించాల్సి ఉంటుంది. రైతు లందరూ ఈ మార్పులను గమనించి, ఎరువుల దుకాణదారులకు సహకరించాలని వ్యవసాయ శాఖ కోరింది. సాగు విస్తీర్ణానికి అనుగుణంగా యూరియాను పొంది, వృథా కాకుండా జాగ్రత్త వహించాలని సూచించింది.

## వరద కాలువ మట్టిని అక్రమంగా తరలించినా పట్టించుకోని అధికారులు

సూర్య, మేడిపల్లి



కొన్ని సంవత్సరాలుగా కొండాపూర్, విలయ తాబాద్ గ్రామ శివారులో గల వరద కాలువ మట్టిని అక్రమ వ్యాపా రులు టిప్పర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి విషయమై సోమవారం రోజు గ్రామ వికాస కమిటీ కార్యకర్తలు, సిపిఐ పార్టీ కొండాపూర్ శాఖ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ అధికారి హకీమ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రతిరోజు విలయతా బాద్, కొండాపూర్ గ్రామాల నుండి రాత్రులు తెల్లవారుజాము వరకు వరద కాలువ మట్టిని అక్రమ మట్టి వ్యాపారులు టిప్పర్ల ద్వారా తరలిస్తున్నట్లు మేడిపల్లి మండల స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని ఇచ్చి విషయాన్ని తెలియపరచినప్పటికీ తగిన చర్యలు చేపట్టకుండా కాలయాపన చేయడంతో అదేచ్చగా మట్టి వ్యాపారులు మట్టిని తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ టిప్పర్ల తో వ్యాపారులు మట్టిని తరలించడం వల్ల రోడ్ల పై గుంతలు ఏర్పడి ధ్వని, దుమ్ము కాలుష్యంతో రెండు గ్రామాల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. భవిష్యత్తులో పర్యావరణ సమతు ల్యం దెబ్బతిని ప్రజల జీవనం పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. అక్రమ మట్టి తవ్వకాల మైండ్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ 1957, తెలంగాణ మినరల్ కన్సేషన్ రూల్స్ 1966, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 చట్టాలకు విరుద్ధంగా జరిగే అక్రమ మట్టి రవాణాను తక్షణమే ఆపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్త ఇదండి భూమయ్య, కల్లెడ రాజన్న, శ్రీ గాది దేవదాస్, చెన్న విశ్వనాథం, గ్రామ వికాస కార్యకర్తలు పిట్టల నారాయణ, ఎదులాపురం దుబ్బరాజం, ఏదులాపురం గంగరాజం, పారకొండ గంగాధర్‌లు పాల్గొన్నారు.

## రైతులు ఎరువుల బుకింగ్ ఆప్ ను ఉపయోగించి యూరియాను బుక్ చేసుకోండి

- ఏవో సూర్యనారాయణ

సూర్య, ఇల్లందకుంట



రైతులకు వారి ఇంటినుండే యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటును కల్పించాలనే ఉద్దేశ్యం తో రాష్ట్రప్రభుత్వం ఎరువుల బుకింగ్ యాప్ ను తీసుకువచ్చిందని మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ తెలియజేశారు. ప్రస్తుత యాసంగి పంట కొరకు యూరియా కొనుగో లుకై, రైతు యొక్క పట్టాదారు పాస్ బుక్ లోని భూమి విస్తీర్ణాన్ని ప్రామాణికంగా తీసుకొని, వ్యవసాయ కమిషనర్ ఆదేశాల ప్రకారం యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పంట కాలానికి ఇప్పటికే కొనుగోలు చేసిన యూరియా బస్తాలను లెక్కలోకి తీసుకొనబడుతుందన్నారు. యాప్ లోని అర్హత కలిగిన బస్తాలనుండి ఇప్పటికే కొనుగోలు చేసిన యూరియా బస్తా లను మినహాయించి, అర్హత కలిగిన మిగిలిన బస్తాలను మాత్రమే రైతులకు అందించడం జరుగుతుం దన్నారు. ఒకవేళ విస్తీర్ణంకి సరిపడు ఎక్కువ బస్తాలను ఇప్పటికే కొనుగోలు చేసుంటే, ఆప్ లో బుకింగ్ చేసుకున్నా అర్హతకన్నా ఎక్కువ యూరియా బస్తాలను ఇవ్వడం జరుగదన్నారు. రైతు సోదరులు తమ భూమి విస్తీర్ణాన్ని తెలియజేయడానికి పట్టా పాస్ బుక్ జిరాక్స్ లను వెంట తీసుకొని వెళ్ళగలరని కోరుచున్నారు. ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి యూరియా అమ్మకదారులకు సహకరించాల న్నారు. వరి పంట సాగు చేసిన భూమికి ఎకరాకు 2.5 బస్తాలు, మొక్క జొన్న పంటకు 4 బస్తాల చొప్పున పంట పూర్తికాలానికి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## చదువుకో తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

సూర్య, గంగాధర



ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' అను పోస్టర్‌ను కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గంగాధర బ్రాంచ్ మేనేజర్ వేములవాడ అజయ్, ,సిబ్బంది పోరండ్ల భూపతి, డిటో మంత్రి మహేందర్,గోపాలరావు పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయ కులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,సువీన్ యాదవ్, ఆంజనేయులు,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## పాలక వర్గానికి గౌడ కులస్తులు సన్మానం

సూర్య, చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గ్రామ శ్రీ రేణుక దేవత ఎల్లమ్మ సిద్ధోగం సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు స్థానిక గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సోమ వారం సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ... గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగంకు మంగళవారం జరిగుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు, ప్రజలు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందాల శారద,ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, వార్డ్ సభ్యులు అర్గం లావణ్య, అర్గం అనూష, పాటి రేణుక,ఈసరి శిల్ప, లింగాల శ్రీనివాస్,తూం గణేష్,పాటి సుధాకర్,గుంటపెల్లి నారాయణ,పిట్ల మనోహర్, గ్రామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, గౌడ కులస్తులు యువకులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఆహ్వాన వాల్ పోస్టర్ల ప్రారంభం

సూర్య, వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆహ్వాన వాల్ పోస్టర్లను తెలంగాణ వ్యాప్తంగా అతికిం చేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

## మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

- హర్షం వ్యక్తం చేసిన రైతులు

సూర్య, కోనరావుపేట



ప్రజా సమస్యల పరిష్కారం లో ముందుండే వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టమైన దిశానిర్దేశంతో మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేశారు. కోనరా వుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభా కర్, డైరెక్టర్ల విజ్ఞప్తికి ప్రభుత్వ విప్ వెంటనే స్పందించి సంబంధిత అధికా రులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. భూగర్భ జలాలు అడుగంటకముందే నీరు విడుదల చేయడం ద్వారా మల్కపేట కొత్తచెరువు నింపబడింది. దీంతో నాగారం, పల్లి మక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాల రైతులకు సాగునీటి భరోసా లభించింది. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మని మరోసారి నిరూపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనువాస్ కు రైతులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల జాతర ఆదాయం వెల్లడి

- భక్తులకానుకలతో రూ.16.87 లక్షల ఆదాయం

సూర్య, కొడిమ్యాల



కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఐదు రోజుల బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల తో వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా సోమవారం స్వామివారి హుండీలను తెరవగా హుండీల ద్వారా రూ.9,12,751/- నగదు సమ కూరింది. అలాగే మిశ్రమ బంగారం: 29 గ్రాములుమిశ్రమ వెండి: 1 కిలో 300 గ్రాములు లభించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఇదే సమ యంలో వివిధ దర్శన టికెట్ల ద్వారా రూ.4,00,599/-, టెండర్ల ద్వారా రూ.3,74,000/- ఆదాయం వచ్చింది. దీంతో జాతర ద్వారా మొత్తం ఆదాయం రూ.13,13,350/- కాగా, టెండర్ల ఆదాయం కలిపి లిలిమొత్తం జాతర ఆదాయం రూ.16,87,350/-లిలికు చేరింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ--ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీల కులు ఎం. రాజమౌళి పర్యవేక్షించారు. కార్యక్రమంలో కోడిమ్యాల పోలీ సులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, అన్నమయ్య సేవా సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. వెంకన్న కార్యక్రమాన్ని సమన్వయం చేశారు

## ఘనంగా కొచ్చే గుట్ట మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

సూర్య, గంగాధర



కాచిరెడ్డిపల్లె గ్రామంలోని శ్రీ కొచ్చగట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మల్లికార్జున స్వామి కళ్యాణం, పట్నం,ఒగ్గు కథ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి నుండి సర్పంచ్ కోల మమత శ్రీనివాస్ పట్టు వస్త్రాలతో గ్రామ ప్రజలం దరు కలిసి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో డప్పు చప్పులతో ఒగ్గు పూజారులతో ఊరేగింపుగా తరలివెళ్లారు.

## తాళ్లపల్లి, సిరికొండ గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించిన సర్పంచులు

సూర్య, ఇల్లంతకుంట

మండలంలోని తాళ్లపల్లి, సిరికొండ గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రభు త్వం గ్రామాలాభివృద్ధికి మంజూరు చేసిన పనులను సర్పంచులు సింగి రెడ్డి రచన వెంకట రాజిరెడ్డి, గౌడ గు విఠల్‌లు సోమవారం పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.

# ఆర్జీ-3 డివిజన్ లో 3.79 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**-జిఎం సుంకర మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**


జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ జనవరి నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.79 లక్షల టన్నులు అనగా 63 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, కంపెనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 14.21 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 114 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 48 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 16.26 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 34 శాతం సాధించిందని, అదేవిధంగా 6.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జనవరి నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.30 లక్షల టన్నులు అనగా 41 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన



2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.49 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## సహృదయతను చాటుకున్న ప్రభాకర్ రావు

**సూర్య, హుజురాబాద్**




ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థు లకు యూనిఫామ్ కోసం పదివేల రూపాయ లను అందించి నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు తన సహృదయతను చాటుకున్నారు. సోమవారం కందుగుల గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పట్టణంలోని నాగార్జున డైరీ ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిసర ప్రాంతాల నుంచి పాల సేకరణ, అలాగే పాల సంబంధిత పదార్థాల తయారీ, విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నాగార్జున డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు గారు విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ కొరకు 10,000 రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు బానోత్ వీరన్న నాయక్, డెయిరీ చైర్మన్ ప్రభాకర్ రావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గణేష్ రావు, ఆకునూరి సుధాకర్, మేనేజర్ లు రజినీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

## జాబితాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నక్క సతీష్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో సోమ వారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవ ర్గాన్ని ఘనంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా నక్క సతీష్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.గ్రామ యువత సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలో ఇతర బాధ్యులను కూడా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నక్క వినోద్, ప్రధాన కార్యదర్శిగా ఈదుల గంగారాం, సహాయ కార్యదర్శిగా నీలం చంద్రశేఖర్, కోశాధికారిగా దొనకొండ అశోక్, ఆర్గనైజ్ కార్యదర్శిగా బొమ్మెన వంశీ,వీరితో పాటు మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఈదుల రాములు, నలవాల గంగారం, నలవాల రాజన్న, గంగాధర మురళి, బెక్కం లక్ష్మణ్, నీల లక్ష్మణ్, నీలం నర్సయ్య, కొత్తూరు తిరుపతి, కొత్తూరు గంగాధర్, నీలం గంగపోసం, తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా కొనసాగుతున్న సీఎం.కప్ పోటీలు

**సూర్య,రాయికల్**



మండలం లోని అల్లీపూర్ గ్రామం లో రాయికల్ రూరల్ మండల స్థాయి సి ఎం కప్ బాలుర కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్,పోటీలు రసవత్తరం గా కొనసాగుతున్నాయి.ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ పరిచయం చేసుకొని,క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు.ఈ పోటీలలో పిడి లు క్రిష్ణ ప్రసాద్,కోటేశ్వర్ రావు,రాజగోపాల్, సుజాత,ప్రతాప్, గంగాధర్,రాజ్ కుమార్,సుప్రియ లు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి చేయూతనందించిన ఎన్నారై మోతే బాబు

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో నిర్మించిన శ్రీ మల్లికా ర్జున స్వామి ఆలయానికి చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే బాబు దుబాయ్ నుండి 100116/- రూపాయలను గుడి నిర్మాణములో భాగంగా పంపగా ఆయన కుమార్తె వైష్ణవి చేతుల మీదుగా సోమవారం రోజున ఆలయ కమి టీకి అందజేశారు. అలాగే మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి వారు గుడి నిర్మాణంలో భాగంగా 20116/- రూపాయలను అయ్య ప్ప సేవా సమితి సభ్యులు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు కత్తి తిరుపతి, గుగ్గిల గంగాధర్, ఎన్నారై మోతే రాములు మోతే వెంకటేశం, అయ్యప్ప సేవా సమితి సభ్యులు దేవుడు మల్లేశం, చిలుక భూమేష్, షిరిడి మల్లేశం, సిరికొండ కనకయ్య, తిప్పని భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 7 వరకు జిల్లాలోని 54 గ్రామాలు జరిగే ప్రత్యేక పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. జాతీయ సేవా పథకం లో భాగంగా నిపుణులైన పశు వైద్యులచే ఫిబ్రవరి 1 నుంచి ఫిబ్రవరి 7 వరకు పెద్దపల్లి జిల్లాలో ఎంపిక చేయబడిన 54 గ్రామాలలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పశువైద్య శిబిరాలు ప్రారంభమవుతాయని పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి పశువులకు అవసరమైన చికిత్స అందించాలని కలెక్టర్ తెలిపారు.పశు వైద్య శిబిరంలో జబ్బు పడిన పశువుల చికిత్స, పశు వులలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూలు నిర్ధారణ పరీక్షలు, ఎదుకు రాని పశువుల చికిత్స, వివిధ రకాల శస్త్ర చికిత్సలు, ఏలిక పాముల నివారణ (దూడలకు) , వ్యాధి నిరోధక టీకాలు, పశు పోషణ, సంరక్షణ పై అవగాహన, పశుగ్రాసాల పై సమాచారం అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.7 రోజుల పాటు ప్రత్యేక పశువైద్య శిబిరాలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేశామని, గ్రామాలకు నేరుగా వచ్చి వీరు సేవలు అందిస్తారని, పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## హమాలి కార్మికులకు లోడ్ తాడు డబ్బులు ఇవ్వాలి

**ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి రాములు**

**సూర్య,ఇల్లంతకుంట**

హమాలీ కి లోడ్ చేసి తాడు ను కట్టే డబ్బులు ఇవ్వాలని ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కాదారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పొత్తూరుగ్రామంలో హమాలి కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాలి కార్మికులకు తాడు మాముల్ డబ్బులు ఇవ్వాలని, అదేవిధంగా హెల్త్ కార్డులను ప్రమాద బీమా సౌకర్యం 25 లక్షలు ఇవ్వాలని క్వింటాల్ కు రూ.60 ఇవ్వాలని కార్మికుల యొక్క సమస్యల మీద గతంలో అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రమాద బీమా సౌకర్యం,కెమికల్ కరువై,వేతనం హెల్త్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా హమాలీ అధ్యక్షులు భూంపల్లి భూమిరెడ్డి, తాండ ఎల్లయ్య, పందు కొమురయ్య, దామరమయ్య, కదురు మొండయ్య, కదిరి శీను, ఒంటి బాలయ్య, బోసుల రాజేశం,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో సోమవారం సిఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. కబడ్డీ, ఖోఖో బాల బాలికలకు జరిగాయి. కబడ్డీ బాలురు 4 జట్లు, బాలికలు 5 జట్లు, ఖోఖో లో బాలికలు 4 టీం లు, బాలురు 5 టీమ్స్ పాల్గొన్నాయి. కబడ్డీ బాలికల విభాగంలో చెల్పూర్ క్లస్టర్ సిర్సపల్లి ద్వితీయ స్థానం, బాలుర విభాగంలో సిర్సపల్లి, చెల్పూర్ మొదటి రెండు స్థానాలు పొందాయి. ఖోఖో లో చెల్పూర్, జూపాక మొదటి రెండు స్థానాలు, బాలుర విభాగంలో చెల్పూర్, సిర్సపల్లి మొదటి రెండు స్థానాలు పొందాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్ఎం పి. మమత, పిఎస్ హెచ్ఎం ప్రతాప రెడ్డి, పిజి పేట గౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య, ఎస్జిఎఫ్ సెక్రెటరీ చిరుత శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు కె. రేణుక, సత్యానందం, పి. రాజు, పి. భాగ్యలక్ష్మి, ఎస్. అఖిల, సునీల్ కుమార్, వెంకటస్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బుధవారంపేటలో...చెక్ డ్యామ్ నిర్మాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చెక్ డ్యామ్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. బేగంపేట ఫారెస్ట్ బీట్ పరిధిలోని గుట్టపై నుంచి వరద నీరు కిందకు చేరి గండి పడకుండా ఉండేందుకు ఈ చెక్ డ్యామ్ నిర్మిస్తున్నారు. పొడుగు 16 మీటర్లు X అడ్డం 10 మీటర్లు X 0.3 మీటర్ల లోతుతో చెక్ డ్యామ్ తవ్వుతున్నారు. దీనికి రూ.6.25 లక్షల నిధులు కేటాయించారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఇంచార్జి ఎపిఓ వరకల్ల మౌనిక, ఈసీ మల్లు అఖిల పనులు పర్యవేక్షిస్తున్నారు.

## ఎస్సైని సన్మానించిన మండల నాయకులు

**సూర్య - కథలాపూర్**




నూతనంగా బాధ్యతలను చేపట్టిన ఎస్సై రవి కిరణ్ ను సోమవారం పోలీస్ స్టేషన్ లో మండల నాయ కులుమర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాధకృష్ణ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పానుగంటి శ్యామ్, బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్, వెలిచాల సత్య నారాయణ,రమేష్ నాయక్, బజాజ్ మహేష్, ఆమేటి ప్రేమ్,ప్రవీణ్,సురేష్,రాజు ఉన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాదించాలి

**-జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపా రు. బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో లాంగ్ వాల్ ప్యానల్ సాల్వేజింగ్ పనులు కొనసాగుతు న్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## దులికట్ట గ్రామ నర్సరీలో నూతన పనులకు శ్రీకారం

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని దులికట్ట గ్రామంలోని నర్సరీలో నూతన శ్రీకరం చుట్టిన గ్రామ సర్పంచ్ మారం కొమురయ్య కొబ్బరికాయ కొట్టి నూతన పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని జాబ్ కార్డు హోల్డర్లు ప్రభుత్వం కల్పిస్తున్న 100 రోజుల పని దినాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని ప్రతి కుటుంబం తప్పనిసరిగా తమ ఇంటి ఆవరణలో కనీసం 6 చెట్లకు పైగా మొక్కలను నాటుకుని సంరక్షించాలని కోరారు.గ్రామాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి పున్నమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**సూర్య-గోదావరిఖని:**
రాబోయే పురపాలక సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం ఇక్కడి ఎన్టీపీసీ కాకతీయ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయిలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు జరిగాయి. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం లో శిక్షకులు కేడం శ్రీనివాస్, ఎన్.రాజేందర్ రెడ్డి, కె.కృష్ణారెడ్డి, జి.అంజన్ కుమార్ లు పోలింగ్ రోజు నిర్వర్తించాల్సిన విధులపై అవగాహన కల్పించారు. పి.ఓ, ఎపిఓ



లుగా అంతర్గాం, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. రామగుండం నగర పాలక సంస్థ నుండి 332 మంది, పెద్దపల్లి మున్సిపాలిటీ నుండి 89 మంది, మంథని మున్సిపాలిటీ నుండి 31 మంది, సుల్తానాబాద్ నుండి 36 మంది పిఓ లుగా ఎంపిక కాగా వారికి ఉదయం సమయంలో శిక్షణ ఇచ్చారు. వారికి సమానంగా ఉన్న ఏపిఓ లకు మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు. ఇంకా ఈ శిక్షణ కార్యక్రమంలో మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మునిసిపల్ కమిషనర్ లు మనోహర్, వెంకటేష్, రమేష్, నగర పాలక సంస్థ ఎస్ఇ గురువీర, అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని జిల్లా ఎన్నికల పరిశీలకులు కె.పద్మజా రాణి సందర్శించి పిఓ, ఏపిఓ లకు పలు సూచనలు చేశారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "తాళ్లల్లపల్లె"లో వైద్యశిభిరం.

**- వృద్దులకు మోకాలి బెల్ట్,చేతి కర్రలు. విద్యార్థులకు స్పోర్ట్స్ జెర్సీ లు సర్పంచ్ చేతుల మీదుగా అందజేత.**

**సూర్య.ఇల్లంతకుంట.**
ఇల్లంతకుంట మండలం తాళ్ళల్లపల్లె గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు స్పోర్ట్స్ జెర్సీలను,వృద్దులకు మోకాలి బెల్టులు, చేతికర్రలు పంపిణి ని సర్పంచ్ మీసాల కనుకరాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ మీసాల కనకరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉచితంగా బిపి , షుగర్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు స్పోర్ట్స్ జెర్సీలు, వృద్దులకు చేతి కర్రలు, మోకాలు బెల్టులు అందజేయడం సంతోషంగా ఉందని ,మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని లయన్స్ క్లబ్ వారిని కోరుతూ వారికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్ష,కార్యదర్శులు పాత కిరణ్ కుమార్, రొండ్ల ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఉచిత మధుమేహ నిర్ధారణ, బిపి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మా లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకై నిర్విరామంగా శిభిరాలు నిర్వహిస్తూ కృషి చేస్తున్నామని లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిభిరంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గుర్రం ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు కె. సదాశివ రెడ్డి, వార్డు సభ్యులు నూనె కేత శ్రీనివాస్ యాదవ్, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మీసాల లీల , నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్, మూడపెల్లి చందు , రొండ్ల మధు సూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ ఇరుమల్ల స్వప్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా.. గుడి మనోజ్ రెడ్డి..

**సూర్య బోయినపల్లి..**
అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం తడగొండలో నూతనంగా కార్యవర్గ సభ్యులని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా గుడి మనోజ్ రెడ్డి, ఉపఅధ్యక్షులు చేపూరి కనుకయ్య ,గోగురి తిరుపతి రెడ్డి, ఆముదాల లక్ష్మారెడ్డి, క్యాషియర్ భూమల్ల మహేష్ . ప్రధానకార్యదర్శిగా భీమ తిరుపతి., కార్యవర్గ సభ్యులు ఎస్.కె షాదుల్లా, పిట్టల మల్లేశం ను ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ అధ్యక్షులు రేండ్ల గంగరాజు ను శాలువాతో సత్కరించి నూతన సభ్యులకు బాధ్యతలు అప్పగించారు.



## చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలను ఖండించిన తెలుగుదేశం

**- నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్**

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో గురుకుల నియోజకవర్గం ఇంచార్జ్ మాట్లాడుతూ,గుంటూరు జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ మంత్రి అంబటి రాంబాబు టిడిపి అధినేత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు కోట్ల నియోజకవర్గ ఇన్చార్జి మనుక ప్రవీణ్ మాట్లాడుతూ, మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి మాట్లాడటం బాధాకరమని భాష అత్యంత హేమమైనదని మానుక ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు ఆదివారం కోరుట్ల పట్టణంలో టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసహనం దిగజారుడుతనంతో అంబటి రాంబాబు వాడిన పదజాలము సభ్యసమాజము చీదరించుకుని రీతిలో ఉన్నది అన్నారు ప్రతిపక్ష నాయకుల బాధ్యతలు ప్రజాస్వామ్యం రీతులు వ్యవహరించాలి కానీ అసభ్య పదజాలంతో బూతులు మాట్లాడితే ప్రజలు ప్రజాస్వామ్య వాదులు చూస్తూ ఊరుకోరన్నారు. ఇకనైనా అంబటి తన తప్పు తెలుసుకుని బాబు గారికి క్షమాపణ చెప్పాలని వెంటనే ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే రాబోయే రోజులలో వైసిపి నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని పార్టీ నుండి అంబటిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ వైఎస్ఆర్సిపి అధినేతను హెచ్చరించారు. అలాగే మరియు అంబటి నీ వెంటనే అరెస్టు చేసి తగిన బుద్ధి చెప్పాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండి రఫీ,కొక్కుల మహదేవ్, బాదం మోహన్, ఎనుగందుల శ్రీనివాస్,దివ్య,రాణి, సుల్తాన్, స్నేహలత, పుష్ప, నదీమ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం,రైతుల ఆనందం.

**- ఇల్లంతకుంట సర్పంచ్. మామిడి రాజు.**

**సూర్య.ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట గ్రామ రైతులకు సాగునీటి సమస్య కు పరిష్కారానికి శాశ్వత పరిష్కారానికి 125 రోజుల ఉపాధి హామీ పథకం లో పనులు చేపట్టడం తో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు అన్నారు.సోమవారం తిమ్మాయి చెరువు నుండి రామలింగేశ్వర గుడి ముందు వరకు వచ్చే ఫీడర్ కెనాల్ పనులను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు రైతులకు సాగునీరు అందించడమే ఈ పనుల ప్రధాన లక్ష్యమన్నారు. ఫీడర్ కెనాల్ పనులు పూర్తయితే వ్యవసాయ భూములలో నీటి నిల్వ పెరిగి భూగర్భ జలాలు మెరుగుపడతాయన్నారు. వెంకట్రావుపల్లి గ్రామం మీదుగా వెళ్లే డి1 కాలువకు ఈ ఫీడర్ కెనాల్‌ను అనుసంధానం చేయడం ద్వారా భూగర్భ జలాలు మరింతగా పెరిగి వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, మామిడి, సుశీల,మామిడి శ్రీనివాస్,కూనబోయిన దేవయ్య-ఎల్లవ్వ, కూనబోయిన రఘు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, టెక్నీకల్ అసిస్టెంట్ పుష్పలత, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు,నాయకులు కొట్టె వెంకన్న, దయ్యాల రామక్రిష్ణ, ఎర్రోజు రవితేజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట గంగాధర క్షేత్రంలో మహాశివరాత్రి జాతర వేడుకలు.

**- ప్రముఖుల చేత జాతర వేడుకల పోస్టర్లు ఆవిష్కరణ.**

**- ఈనెల 14నుండి 16 వరకు జాతర.**

**సూర్య.ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మహాశివరాత్రి జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవపేతంగా నిర్వహించేందుకు, అన్ని ఏర్పాట్లు ఆలయ నిర్వహకులు, ఇల్లంతకుంట ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ చేస్తున్నారు. ఈ సందర్భంగా జాతర మహోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, ముస్కాన్ పేట గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లంతకుంటలో స్పటిక లింగంతో ఈ ఆలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, మండల ప్రజలకు స్పటిక లింగాన్ని దర్శించుకునే భాగ్యం కలిగిందన్నారు. అనంతరం మూగు నాగరాజు శర్మ మాట్లాడుతూ శివరాత్రి వేడుకలు ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా నలుమూల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తారని, వారందరి కోసం అన్ని వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. చలవ పందిళ్లతో పాటుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ నిర్వహకులు మూగు నాగరాజు శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య యాదవ్, కోయ్యడ భాస్కర్, డాక్టర్ జగన్ మోహన్ రావు ,తుంకుంట్ల మోహన్ రెడ్డి, ఈదుల రవీందర్ రెడ్డి, నార్ల రామకృష్ణ, వార్డు సభ్యులు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్, కూర బోయిన రఘు, మామిడి మామిడి శ్రీనివాస్, రాజు, మామిడి హారీష్,ఎర్రోజు సంతు, మచ్చ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం తండాలో అంగన్వాడి సెంటర్‌లో కోడిగుడ్లు, వస్తువుల పంపిణీ

**- లబ్ధిదారుల రిజిస్టర్ల పరిశీలన -- సర్పంచ్ వినోద్ నాయక్**

**సూర్య కొడిమ్యాల**



గంగారం తండాలోని అంగన్వాడి సెంటర్‌లో సోమవారం గ్రామ ప్రజలకు కోడిగుడ్లు, అంగన్వాడి సంబంధిత పోషకాహార వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా మహిళా సంఘం సిఏ రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ మంజుల, మహిళలు, చిన్నపిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు సరైన పోషకాహారం అందించి వారి ఆరోగ్యాభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సర్పంచ్ వినోద్ నాయక్ తెలిపారు. అనంతరం అంగన్వాడి సెంటర్‌ను సర్పంచ్ సందర్శించి సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రంలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, స్కూల్‌కు వెళ్లే పిల్లల సంఖ్య వివరాలను రిజిస్టర్ల ద్వారా చెక్ చేశారు. అంగన్వాడి సేవలు పకడ్బందీగా అమలవుతున్నాయా లేదా అనే అంశంపై సమీక్ష నిర్వహించారు.గంగారం తండాలోని అంగన్వాడి సెంటర్లు గ్రామంలోని మాతా-శిశు ఆరోగ్యానికి తోడ్పడుతూ ఆదర్శంగా నిలవాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు. కార్యక్రమం గ్రామ ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిసింది.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన మాలసంఘం

**సూర్య కోరుట్ల రూరల్**
ఐలాపూర్ గ్రామ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను మాల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనంగా సన్మానించారు.ద్యవన పెల్లి రామకృష్ణ ,ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య, వార్డ్ మెంబర్. ఆచ్చ శ్రీవాణి, నరేష్ తమ్మెళ్ళ గంగు రాజం, మారంపల్లి ప్రణయ్,మును గురి హనుమంతు, నూతన గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులను. అంబేద్కర్ మాల సంగం సభ్యులు లిశాలువాతో సన్మానించారు.అధ్యక్షులు తమ్మెళ్ళ ఉపేందర్, ఉపాధ్యక్షులు అచ్చ అమరేందర్, కార్యవర్గ సభ్యులు తమ్మెళ్ళ సంజీవ్ అచ్చ సుధీర్, అంబేద్కర్ మాల.సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి ఎద్దడి నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

## - ఎంపీడీవో బద్రి శైలజ రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో తాగునీటి ఎద్దడి నివారణకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో బద్రి శైలజా రాణి తెలిపారు. ఈ మేరకు మొదటి రోజు సోమవారం రత్నాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో కలిసి ఆమె పర్యటించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించామని ఆమె తెలిపారు ముఖ్యంగా మిషన్ భగీరథ నిర్వహణ, బోరు బావుల నిర్వహణ, ఓపెన్ వెల్ నిర్వహణ సరిగ్గా ఉండాలని ఆమె సూచించారు. మండలం లో నీటి ఎద్దడి ఎక్కడైనా ఉంటే అధికారుల



దృష్టికి తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా సర్పంచుల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ రాంనగర్ లో పోచమ్మ గుడి నుండి సులబ్ కాంప్లెక్స్ వరకు నిరుపేదలు వేసుకున్న గుడిసెల ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. దీనికి నిధులు కేటాయించామని, ప్రొసీడింగ్ రాగానే పనులు ప్రారంభించుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ఆయా గ్రామాలలోని త్రాగునీటికి బాధ్యులైన పంప్ ఆపరేటర్లు వేసవికాలంలో కచ్చితంగా పనిచేసే నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. లేనిపక్షంలో వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈమె వెంట ఆర్.డబ్ల్యూ. ఎస్ ఏ.ఈ మర్రి శృతి, ఉప సర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, పంప్ ఆపరేటర్లు కొండ శంకర్, కండె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొట్టిన వారి పై చర్యలు తీసుకోవాలి...

### - న్యాయం చేయాలని బాధితుల మొర

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ఆటో నడుపుకుని జీవించే తమ కుటుంబ సభ్యులపై దాడి చేశారని తెలిసి అక్కడికి వెళ్ళిన మమల్ని చావ బాదారని, మాకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను వేడుకున్నారు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటకు చెందిన కలవేన అజయ్ ఆటో నడుపుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఇదే క్రమంలో ఎప్పటిలాగే పెద్దపల్లి కూనారం మూల మలుపువద్ద అడ్డాలో తన ఆటోను ఉంచాడు. 2026 జనవరి 30న హన్మంతునిపేట సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులను పెద్దపల్లికి చెందిన ఆటోలో ఎక్కించుకోగా ప్రశ్నించినందుకు చితకబాదారని అజయ్ తెలిపాడు. జరిగిన ఘటనను కుటుంబ సభ్యులకు తెలుపగా అజయ్ తండ్రి రాజేశం, సోదరుడు అనిల్ అక్కడికి చేరుకున్నారు. ఘటనపై ఆరా తీయగా అజయ్ ను చితక బాదిన వారే విచక్షణ రహితంగా తమను కూడా తీవ్రంగా కొట్టారని రాజేశం, అనిల్ విలపించారు. తీవ్ర గాయాలైన రాజేశం, అనిల్ లను పెద్దపల్లి ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్య పరీక్షల కోసం కరీంనగర్ పంపించారు. ఈ ఘటనపై పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని బాధితులు రాజేశం, అజయ్, అనిల్ తెలిపారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**సూర్య రుద్రంగి**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఏఎంసి చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరా చౌక్ కూడలి వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ కేసులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సెట్ అధికారులు విచారణకు పిలిస్తే అదేదో తప్పు జరిగినట్లు బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరును వారు తప్పుపట్టారు. చట్టానికి ఎవరు చుట్టం కాదని తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష నుండి తప్పించుకోరన్నారు. మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టడం పై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఊర్వలేక పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి సహకరించాలని లేనియెడల ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్తారఅన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగా నర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఎర్రం అరవింద్, పొన్నూరు శ్రీనివాస్, తర్రె లింగం, పల్లి గంగాధర్, మహిపాల్ రెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి, గుగ్గిళ్ళ వెంకటేష్, అక్కనపల్లి శ్రీనివాస్, ఎర్రం రాజలింగం, దాసరి గంగరాజు, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కల్వచర్ల గ్రామంలో గ్రామసభ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో కల్వచర్ల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి హాజరై మాట్లాడారు. విఓఏ భవనాల కోసం తగిన స్థలం ఇవ్వడం, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ప్రసంగించారు. గ్రామ అధివృద్ధిలో భాగంగా సిసి కెమెరాలు- 5.1 మైక్ స్పీకర్ సదుపాయంతో ఏర్పాటు చేస్తున్నామని, ఇట్టి కెమెరాలు పోలీస్ డిపార్ట్మెంట్ మరియు గ్రామ పంచాయతీ కి అనుసంధానం చేయబడి ఉంటుందని అన్నారు. నీరు సమస్య ఉండకుండా తగిన చర్యలు తీసుకుంటామని, డ్రైనేజ్ మరియు వీధి లైట్స్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకుంటామని, రాళ్ళమాటు స్మశాన వాటికలో నీటి సదుపాయం, మురికి కాలువలు శుభ్రం చేసి దోమల నివారణ మరియు ఆరోగ్య సంరక్షణ పరిసరాల పరిశుభ్రత పాటించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్, ఏఎస్ఐ స్వామి, ఏఈఓ అరవింద్, జిపిఓ తిరుపతమ్మ, ఏంఎల్ హెచ్ పి.దేవేందర్ రెడ్డి, ఏఎన్ఎం తార, ఆశా వర్కర్లు,విఓఏ లు, విద్యుత్ శాఖ లైన్ మెన్ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ శృతి, మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావు, వార్డు సభ్యులు, సెక్రటరీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం...గెలుపుకు ఓటమి నాంది

### - ఎంపిడివో బద్రి శైలజరాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపుకు ఓటమి నాంది అని, ఈ రెండింటిని సమానంగా స్వీకరించాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజరాణి, ఎస్ఐ టి.శ్రీనివాస్ అన్నారు. రెండో విడత సీఎం కప్ మండల స్థాయి క్రీడల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరగగా వీరిరువురు ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో, ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు, యువకులకు క్రీడలకు కావాల్సిన సౌకర్యాలు, సంబంధిత శిక్షకులు, నైపుణ్యాలు పెంచుకోవడానికి యూట్యూబ్ లాంటివి ఉన్నా ఆటలపై ఆసక్తి చూపకపోవడం బాధకరమన్నారు. ఆటలతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, క్రమశిక్షణ అలవరుతుందని, స్నేహభావం పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు వస్తాయని, ఎలాంటి ఒడిదుడుకులైన ఎదుర్కోంటారన్నారు. ఎంత తెలివి ఉన్నా, మంచి హోదాలో ఉన్నా ఆరోగ్యంగా లేనప్పుడు సక్రమంగా రాణించలేరన్నారు. రాబోయే నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రాణించి రామగిరి మండలానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. సీఎం కప్ మండల ఇంచార్జి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండ్ ఉమేశ్, జేఎన్టీయూ పిడిలు పింగళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, పిఇటి వల్లంబట్ల శ్రీనివాస్, కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ సిబ్బందికి శానిటేషన్ కిట్ల పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి ఆదివారం సర్పంచ్ మల్లుగారి పద్మ ఆధ్వర్యంలో శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ పాలకవర్గం శానీటైజర్ నూనెలు సబ్బులు బెల్లం, షాంపూ ఇతర వస్తువులతో కూడిన షానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వినీల్ రెడ్డి ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజానర్స్, దేవసాని కృష్ణ,శంకర్, నరేష్, ప్రశాంత్, అర్జున్ దేవరాజ్ శ్రీమతి, వరలక్ష్మి, శు శాంతిక తో పాటు పలువురికి వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని అప్పన్న పేట లో ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి క్రింద పడి మరణించిన బూరుగు సదయ్య కుటుంబానికి తెలంగాణ గౌడ యూనిఫామ్ సొసైటీ తరుపున రిటైడ్ సి ఐ చిప్ప రాజమౌళి గౌడ్ 51000/- యాభై ఒక్క వేయి రూపాయలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ నాయకులు గోపగోని సారయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, పడాల కొమురయ్య గౌడ్,కుమార్ గౌడ్, సదానందం గౌడ్, పడాల సతీష్ గౌడ్, బండారి సునీల్ గౌడ్, బూరుగు శ్రీనివాస్, బత్తిని లక్ష్మయ్య, బాలసాని వెంకటేశం, పడాల సతీష్, బుర్ర ఓదెలు, ప్రభాకర్, రాజేశం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చల్లంగ చూడు.. పోచమ్మ తల్లీ.. చలి బోనాలు నైవేద్యం..

**సూర్య బోయినపల్లి**



పోచమ్మ తల్లీ.. చల్లంగ చూడమ్మా' అంటూ సోమవారం విశ్వబ్రాహ్మణులు, మహిళలు చలి బోనాలు సమర్పించరూ. బోయినపల్లి మండలం తడగొండ గ్రామమూలో పోచమ్మ ఆలయామూలో ప్రత్యేక పూజలు చేశారు. తల్లీ చల్లంగా చూడమ్మా అంటూ రాత్రి పూట వండి ఉంచిన బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ప్రతి ఏటా పోచమ్మ కు చలి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయము అని అన్నారూ. పోచమ్మ తల్లి గ్రామానికి అష్టైశ్వర్యాలు పాడిపంట సమృద్ధిగా వర్షాలు కురిసే విధంగా దీవెనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలను సందర్శించిన జిల్లా అధికారి

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల ను సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి దబ్బడ హనుమండ్లు సందర్శించి పాఠశాల పనితీరును, తరగతి గది బోధనా కార్యక్రమాలను ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పనితీరును, పర్యవేక్షించి, పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. సర్వ శిక్ష అభియాన్ లో భాగంగా, విద్యా బోధనలో సాంకేతికత ను జోడించి, బోధనా మెరుగు పరచడానికి కృషి చేయాలని, దీంట్లో భాగంగా పాఠశాలకు, మంజూరు అయిన ఇంటారాక్టివ్ పానెల్ బోర్డు ను, అమర్చుటకు కావాల్సిన సదుపాయాలు కల్పించడానికి అనువైన తరగతి గది పరిశీలించి, చేయాల్సిన ఏర్పాట్లపై సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది కి సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సంబంధించిన సిబ్బంది హరీష్ కార్తిక్ లు అయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం కప్ మండల స్థాయి పోటీలు

సూర్య - ఎలిగేడు



సీఎం కప్ మండల స్థాయి క్రీడలు సోమవారం ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో భాస్కర్ రావు, మండల తహసిల్దార్ యాకన్న, మండల విద్యాధికారి నరేంద్ర చారి, ఎస్సై మధుకర్, కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్ రావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రథమ, ద్వితీయ స్థానాలుగా బహుమతులు అందజేశారు. వాలీబాల్ పోటీల్లో బాలుర విభాగంలో సుల్తాన్‌పూర్ జట్టు ప్రథమ స్థానం సాధించగా, ధూళికట్ట జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో ఎలిగేడు జట్టు ప్రథమ స్థానం సాధించగా, బాలికల విభాగంలో సుల్తాన్‌పూర్ జట్టు విజయం సాధించింది. ద్వితీయ స్థానాల్లో బాలుర విభాగంలో శివపల్లి, బాలికల విభాగంలో ఎలిగేడు జట్లు నిలిచాయి. కోకో పోటీల్లో బాలుర విభాగంలో ధూళికట్ట, బాలికల విభాగంలో సుల్తాన్‌పూర్ జట్లు ప్రథమ స్థానాలు దక్కించుకోగా, ద్వితీయ స్థానాల్లో బాలుర విభాగంలో సుల్తాన్‌పూర్, బాలికల విభాగంలో ఎలిగేడు జట్లు నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ ప్రణయ్ పీడీ, ధూళికట్ట పీడీ శ్రీకాంత్, సుల్తాన్‌పూర్ పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల యువకులు అక్షయ్, శివ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజం కావాలి'

- 154వ ఎన్నీల ముచ్చట్లలో నడిమెట్ల

సూర్య కరీంనగర్



మాదక ద్రవ్యాల మత్తు రహిత సమాజాన్ని సాధించేందుకు కవి, రచయితలు చిత్తశుద్ధితో కృషి చేయాలని సీనియర్ కవి, గాయకులు నడిమెట్ల రామయ్య అన్నారు. తీగలగుట్టపల్లి టీచర్ కాలనీలో సుంకె రాజు నివాసంలో సోమవారం రాత్రి జరిగిన 154వ ఎన్నీల ముచ్చట్లలో ఆయన కవులనుద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ మాఫియా చేతిలో బలైపోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం నిర్వాహకులు కవితాపఠనం కార్యక్రమాన్ని కొనసాగించారు. సమకాలిన అంశాలపై కవులు కవిత్వం చదివి వినిపించారు. తెలంగాణ రచయితల వేదిక (తెరవే) అధ్యక్ష, కార్యదర్శులు సీ.వీ. కుమార్, దామరకుంట శంకరయ్యలు, కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. కవులు బాలసాని కొంరయ్య, గుండు రమణయ్య, విలాసాగరం రవీందర్, నేరువట్ల చైతన్య, జనగాని యుగంధర్, రావుల శ్రీనివాసాచారి, బొల్లం బాలకృష్ణ వోడ్లన వెంకటేష్, ఉపేందర్, గుమ్మడి లావణ్య తదితరులు కవిత్వం వినిపించారు.

## బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలి

సూర్య సిరిసిల్ల టౌన్



మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. పార్టీ నాయకులు వివిధ వార్డులలో పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నారు. పట్టణంలోని 27,28,5,32 వార్డులలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాల్ని ఎన్నికల ఇన్చార్జి తుల ఉమా, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, గూడూరు ప్రవీణ్, పట్టణాధ్యక్షులు జిందం చక్రపాణిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచిన మాజీ మంత్రి కేటీఆర్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. 420 అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. 39 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని అన్నారు.

## మైదానంలో సంజయ్ జ్ఞాపకం

- స్మారక కబడ్డీ పోటీలతో క్రీడాకారునికి ఘన నివాళి

సూర్య కోనరావుపేట



రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా కారుడు సంజయ్ స్మారకార్థం నిర్వహించిన కబడ్డీ పోటీలు కోనరావుపేట మండల కేంద్రంలో ఉత్సాహంగా సాగాయి. సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన మిత్రులు ఈ స్మారక క్రీడా పోటీలను నిర్వహించగా, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. ప్రతి మ్యాచ్‌లోనూ సంజయ్ క్రీడా ప్రతిభ, ఆయన కబడ్డీపై చూపిన అంకితభావం మైదానంలో ప్రతిబింబించింది. క్రీడల ద్వారా యువతకు సంజయ్ అందించిన ప్రేరణ చిరస్మరణీయమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంజయ్ పేరు చిరకాలం నిలిచేలా ఇలాంటి స్మారక క్రీడా పోటీలు కొనసాగుతాయని తెలిపారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీటీనేని శివతేజ రావు, గొట్టె రామచంద్రం, జింక వెంకటి, రమేష్ రెడ్డి మోత్కు మోహన్, తదితరులు పాల్గొని సంజయ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను ఆరోగ్యకరమైన జీవన విధానానికి ప్రోత్సహించి, సుస్థిరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## కేంద్ర బడ్జెట్ కార్మికుల ఉపాధిని నిర్వీర్యం చేస్తుంది

- గుంటి వేణు

సూర్య సిరిసిల్ల టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి హామీ కూలీలకు ఉరి వేసే విధంగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గుంటి వేణు అన్నారు. సిపిఐ కార్మిక భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సోమ నాగరాజు అధ్యక్షతన జిల్లా స్థాయి వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గుంటి వేణు హాజరై మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి కార్మికులకు ఉరి వేసే విధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ ఉపాధి కార్మికులకు ఏమాత్రము ఉపయోగపడేదిగా లేదనీ, కేంద్రంలోని మోడీ సర్కార్ ఉపాధి హామీ చట్టానికి ఉరేసిందన్నారు. ఉపాధి హామీ 200 రోజుల నుండి 125 రోజులకు మార్చి కార్మికులను రోడ్డున పడేసిందని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసేలా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై సిపిఐ పార్టీ భవిష్యత్తు పోరాటానికి సిద్ధపడుతుందని గుంటి వేణు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొంచెం శ్రీనివాస్, సంపంగి నరసింహులు, సంపంగి పరశురాములు, సంపత్, కనకయ్య, బట్టు వెంకటేష్, సుంకర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డిపిఓ ను అభినందించిన మంత్రి సీతక్క

సూర్య, సెంటినరీ కాలనీ



మేడారం జాతరలో శానిటేషన్ పనులు చేయించిన పెద్దపల్లి డిపిఓ వీరబుచ్చయ్యను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అభినందించారు. వారి జిల్లాలను వదిలి గత పది రోజుల నుంచి సమ్మక్క, సారక్క జాతరలో చాలా గొప్ప పని చేస్తున్నారని ప్రశంసించడం జరిగింది. అదే విధంగా ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు వారి జిల్లాలను వదిలి మేడారం సమ్మక్క జాతరలో పని చేస్తున్నందుకు వారిని కూడా మెచ్చుకోవడం జరిగింది. మనం చేసే పనులలో శానిటేషన్ అత్యంత ముఖ్యమైనదని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చాలా చక్కగా ఇచ్చిన సెక్టర్, జోన్ల వారీగా పనులను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు.

## బస్తీ దావకానను ఆకస్మికంగా సందర్శించిన ఉప వైద్యాధికారి

సూర్య, రాయికల్



రాయికల్ పట్టణంలోని బస్తి దావకాలను జిల్లా ఉపవైద్యాధికారి ఎన్ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను తనిఖీ చేసి, చర్మ సంబంధిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాబీర్ మహమ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.

## "ఒక్కసారి" అవకాశం ఇవ్వండి... "అభివృద్ధి" చేసి చూపిస్తా...

సూర్య కరీంనగర్



కరీంనగర్ పట్టణంలో ఈ నెల11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 20వ డివిజన్ లో డివిజన్ కన్వీనర్ గోదరి నరేష్ ఆధ్వర్యంలో 20 డివిజన్ బిజెపి పార్టీ అభ్యర్థి జాడి బాల్ రెడ్డి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాజాడి బాల్ రెడ్డిమాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగిందిఅంటే అది కేవలం కేంద్రం నుండి నరేంద్ర మోడీ ఇచ్చిన నిధులతో మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. ఒక్కసారి బిజెపి పార్టీ అభ్యర్థినైన నాకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. 21 డివిజన్లో ప్రతీ కాలనీకి సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు మంచినీరు పైపులైన్లు తదితర సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కొనసాగుతున్న నామినేషన్ల ఉపసంహరణ

సూర్య సిరిసిల్ల టౌన్



సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు ఉపసంహరణ, పార్టీ బీఫాంలో సమర్పణ కార్యక్రమం జరిగింది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 39 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా నామినేషన్లు ఉపసంహరణ నిర్వ హించారు. వివిధ వార్డులలో డబుల్ నామినేషన్లు దాఖలు చేసిన వారు ఒక్కొక్క సేటును ఉపసంహరించుకున్నారు. పలు పార్టీల వారు అభ్యర్థుల బి ఫామ్ లను ఎన్నికల అధికారికి సమర్పించారు. జనసేన, బిజెపి పార్టీ తమ అభ్యర్థుల బీఫాములను ఈరోజు సమర్పించారు.

## సెస్ డైరెక్టర్ నారాయణ రావు కు హైకోర్టులో ఊరట

- సెస్ డైరెక్టర్ గా నారాయణ రావు ను కొనసాగిస్తూ హై కోర్ట్ ఉత్తర్వులు జారీ

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండల సెస్ డైరెక్టర్‌గా గౌరినేని నారాయణరావును కొనసాగిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నారాయణ రావుకు హైకోర్టులో ఊరట లభించింది. సెస్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయి అంటూ కొక్కు దేవేందర్ యాదవ్ ఇటీవల టిజీ కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్ (వరంగల్) లో పిటిషన్ వేయడంతో, దీంతో ఎన్నికను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు వెలువడ్డాయి. దీన్ని వ్యతిరేకిస్తూ నారాయణరావు హైకోర్టును ఆశ్రయించాడు. సెస్ ఎన్నికల ప్రక్రియ రద్దు చేసే అంత బలమైన ఆధారాలు లేవని హైకోర్టు అభిప్రాయపడింది. తిరిగి సెస్ డైరెక్టర్ గా నారాయణరావును కొనసాగింపుగా ఉత్తర్వులు జారీ చేసింది.

# కార్యకర్తలకే కమలం పెద్ద పీట

**- 80 శాతం మంది కార్యకర్తలకే కార్పొరేటర్ టిక్కెట్లు - గెలిచే అవకాశం లేని చోట మాత్రమే ప్రత్యామ్నాయ టిక్కెట్లు**
**- సర్వే నివేదికల ఆధారంగా టిక్కెట్లు ఖరారు చేసిన త్రిసభ్య కమిటీ**
**- 66 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. మొత్తం 66 మంది అభ్యర్థుల జాబితాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు కొద్దిసేపటి క్రితం మీడియాకు విడుదల చేశారు. అభ్యర్థుల జాబితాను విశ్లేషిస్తే 80 శాతం మంది కార్యకర్తలకే టిక్కెట్లు దక్కాయి. ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని జరుగుతున్న ప్రచారమంతా ఒట్టిదేనని తేలిపోయింది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే ఈ సారి పెద్ద పీట వేయడం గమనార్హం. గెలిచే అవకాశం లేని డివిజన్లలో మాత్రమే ఇతర పార్టీల నుండి వచ్చిన మాజీ కార్పొరేటర్లకు, ప్రజల్లో పలుకుబడి ఉన్న నాయకులకు టిక్కెట్లను కేటాయించారు. టిక్కెట్ల కేటాయింపులో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్కడా జోక్యం చేసుకోలేదు. జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు, ఓదేలు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీని నియమించారు. అదే సమయంలో ఎవరికి టిక్కెట్లు కేటాయించాలనే అంశంపై డివిజన్ల వారీగా సర్వేలు నిర్వహించారు. వివిధ సర్వే ఏజన్సీల ద్వారా వచ్చిన నివేదికలతోపాటు కార్యకర్తల పనితీరును పరిగణలోకి తీసుకుని గత వారం రోజుల నుండి డివిజన్ల వారీగా వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసిన త్రిసభ్య కమిటీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపింది. ఆ జాబితాను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆ జాబితాను అధికారికంగా విడుదల చేశారు.

**వార్డు నెం -- అభ్యర్థి పేరు (రిజర్వేషన్)**

వార్డు 1 -- బారి అపర్ణ (బీసీ--మహిళ)
వార్డు 2 - కొలగాని శ్రీనివాస్ (జనరల్)
వార్డు 3 - సాధినేని లావణ్య (జనరల్--మహిళ)
వార్డు 4 - భూపతి రవీందర్ (ఎస్సీ--జనరల్)
వార్డు 5 -- చిందం హారిక (బీసీ--మహిళ)
వార్డు 6 -- మేకల వెంకటేష్ (జనరల్)
వార్డు 7 -- వాడే రమాదేవి (జనరల్--మహిళ)
వార్డు 8 -- థోర్తి సంతోష్ (జనరల్)
వార్డు 9 -బండారి గాయత్రి దేవి (జనరల్-మహిళ)
వార్డు 10 - దేశవేని శంకర్ (బీసీ--జనరల్)
వార్డు 11 -- పాండుగ స్వప్న (జనరల్--మహిళ)
వార్డు 12 - చోప్పరి జయశ్రీ (జనరల్--మహిళ)
వార్డు 13 - రెడ్డవేన లావణ్య (జనరల్-మహిళ)
వార్డు 14-గుంజేటి శివకుమార్ (బీసీ--జనరల్)
వార్డు 15 - సోమిరెడ్డి కరుణ (జనరల్-మహిళ)
వార్డు 16 -- గిత్త రాజేంద్ర ప్రసాద్ (జనరల్)
వార్డు 17 -- గుంటి రమ్య (బీసీ--మహిళ)
వార్డు 18 -- వాసాల రమేష్ (జనరల్)
వార్డు 19- మూల రుక్మిణి (జనరల్-మహిళ)
వార్డు 20 -- జాడి బాలరెడ్డి (ఎస్సీ--జనరల్)
వార్డు 21 -- కొండపల్లి సతీష్ (జనరల్)
వార్డు 22 -- బండా రమణా రెడ్డి (జనరల్)
వార్డు 23 -- పదం శివరాజ్ (జనరల్)
వార్డు 24- వొంతెల సత్యనారాయణ రెడ్డి (జనరల్)
వార్డు 25 -- కాటకం లోకేష్ (ఎస్సీ--జనరల్)
వార్డు 26 -- పుల్లెల పవన్ కుమార్ (జనరల్)
వార్డు 27 -- తంబాల నవ్యశ్రీ (ఎస్సీ--మహిళ)
వార్డు 28 -- కుర్ర రాజేశం (ఎస్టీ--జనరల్)
వార్డు 29 -- సోమిడి వేణు (ఎస్సీ--జనరల్)
వార్డు 30 - నక్క సరితా శుభాషిణి (ఎస్సీ-మహిళ)
వార్డు 31- ఎం.డి. ఫయాజుద్దీన్ (బీసీ-జనరల్)
వార్డు 32 - ఎం.డి. ఇనాయత్ అలీ (బీసీ-జనరల్)
వార్డు 33 -- మదిశెట్టి సరిత (బీసీ--మహిళ)
వార్డు 34 - యేలగందుల నందకుమార్ (బీసీ-జనరల్)
వార్డు 35 -- సదావేని సుజాత (బీసీ--మహిళ)
వార్డు 36 -- థోట అనిల్ (బీసీ--జనరల్)
వార్డు 37 - కొదూరి ఎ.పి.పి. చంద్ర (బీసీ-జనరల్)
వార్డు 38-దేవసాని సరస్వతి(జనరల్-మహిళ)
వార్డు 39-పసుపులేటి శివానందం(బీసీ-జనరల్)
వార్డు 40-కాసర్ల లక్ష్మీ నర్సవ్వ (జనరల్-మహిళ)
వార్డు 41 - వెనంక రేణుక (జనరల్--మహిళ)
వార్డు 42 -- యాదగిరి సునీ రావు (జనరల్)
వార్డు 43 -- పొన్నం లక్ష్మి (బీసీ--మహిళ)
వార్డు 44 -- బండి తార (జనరల్--మహిళ)
వార్డు 45-- గడప విజయలక్ష్మి (బీసీ--మహిళ)
వార్డు 46- కొదూరి అఖిల్ గౌడ్ (బీసీ-జనరల్)
వార్డు 47 -- గాజా రమ (బీసీ--మహిళ)
వార్డు 48 -- కర్ర పద్మ (బీసీ--మహిళ)
వార్డు 49 -- అన్నం లక్ష్మి (జనరల్--మహిళ)
వార్డు 50-బోయినపల్లి ప్రవీణ్ రావు (జనరల్)
వార్డు 51 -- బండారి వేణు (జనరల్)
వార్డు 52 - నేదునూరి కనకలక్ష్మి (జనరల్-మహిళ)
వార్డు 53 -- కొంపెల్లి శ్వేత (ఎస్సీ--మహిళ)
వార్డు 54 - గొట్టెముకుల ఉమారాణి (బీసీ-మహిళ)
వార్డు 55 - గుగ్గిల్లపు మంజుల (జనరల్-మహిళ)
వార్డు 56 -తాటి ప్రభావతి (జనరల్--మహిళ)
వార్డు 57-కొలిపాక రమ్యశ్రీ (జనరల్--మహిళ)
వార్డు 58- సర్దార్ బల్బీర్ సింగ్ (బీసీ--జనరల్)
వార్డు 59-ఎం.డి. సమీ పర్వేజ్ (బీసీ--జనరల్)
వార్డు 60 -- టి. శ్రీదేవి (జనరల్--మహిళ)
వార్డు 61 -- సయ్యద్ రిజ్వానా (బీసీ--జనరల్)
వార్డు 62 -- పెద్దపల్లి శ్రీలేఖ (బీసీ--మహిళ)
వార్డు 63 -- దేశా శిల్ప (బీసీ--జనరల్)
వార్డు 64 -- గాదె శ్రీకళ (బీసీ--మహిళ)
వార్డు 65 -- కామటం తిరుపతి (జనరల్)
వార్డు 66 -- వంగల పవన్ (జనరల్)

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిన్నటి రోజున అనుచిత వ్యాఖ్యలు దిష్టిబొమ్మను చేయడం సరికాదని అలాంటి అరాచకాలు మానుకోవాలని అన్నారు. సిట్ విచారణకు కేసిఆర్ భయపడుతున్నారని ఈ కేసులో ఇప్పటికే ప్రభాకర్ రావు సంతోష్ రావు హరీష్ రావు కేటీఆర్ ల వాంగ్మూలాలను రికార్డు చేయడం జరిగిందన్నారు ఈ కేసులో ఎలాగు కేసిఆర్ కు శిక్ష తప్పదని బిఆర్ఎస్ శ్రేణులు అయోమయంలో పడిపోయాయని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు తప్పదని భఆర్ఎస్ శ్రేణులు క్రింది స్థాయిలో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ ,వైఎస్ చైర్మన్ లక్ష్మణ్ , యూత్ నాయకుడు బొంగు తిరుపతి, రవి, మదన్ లాల్, సంతోష్ నాయక్ ,సంజీవ్ ,నరేష్, హరిలాల్, చంద్రమౌళి, నందగిరి శ్రీనివాస్ ,రాజం, దినకర్ ,కాంతయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థులకు బి ఫామ్ లు అందజేత

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపాలిటీలోని ఆరు వార్డుల్లో జనసేన పార్టీ పోటీకి సిద్ధమైందనీ,పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా అభ్యర్థులకు బి--ఫామ్‌లు అందజేస్తున్నామని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయం లో రాయికల్ మున్సిపల్ మూడో వార్డు నుండి చౌహాన్ శ్రీనివాస్,ఐదో వార్డు నుండి కాశవేణి హేమలత, ఎనిమిదో వార్డు నుండి మ్యాకల జనార్ధన్,11వ వార్డు నుండి పాలెపు బాలరాజు,12వ వార్డు నుండి ఆడెపు అర్జున్ జనసేన తరఫున పోటీ చేస్తుండగా,జనసేన పార్టీ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ బేక్కం జనార్ధన్ అభ్యర్థులకు బి--ఫారమ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా గతంలో పవన్ కళ్యాణ్ నిర్వహించిన పాదయాత్రను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ జగిత్యాల కోఆర్డినేటర్ బొల్లి రాము,గట్ల శ్రీకర్,మొగిలోజి విజయ,రాయికల్ ఇంచార్జ్ బత్తిని బాబు,జైపాల్ రెడ్డి,తోకల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థాపనకు ప్రభుత్వం కృషి చేయాలి.

**సూర్య చందుర్తి**



200 కోట్లతో వేములవాడ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ చందుర్తి మండల కేంద్రంలో నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ ప్రభుత్వాన్ని కోరారు .సోమవారం చందుర్తి మండల కేంద్రంలోనిస్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో మీడియా సమావేశం లో అయన మాట్లాడుతూ నియోజకవర్గానికి ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు కు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పలు అంశాలను గ్రామపంచాయతీ వార్డు సభ్యులతో చర్చించి బోడగుట్ట ప్రాంతంలో సుమారు 54 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటుందని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి స్కూల్ నిర్మించినట్లయితే అభివృద్ధిలో వెనుకబడిన చందుర్తి మండలం కు న్యాయం చేకూరుతుందని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ నెల 6న ఉదయం 9 గంటలకు చందుర్తి అంబేద్కర్ బస్టాండ్ నుండి ర్యాలీ ద్వారా తహసిల్దార్ కార్యాలయానికి తరలివెల్లి బోడగుట్ట 442 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి కబ్జాకు గురైన భూములను గుర్తించి హద్దులు ఏర్పాటుచేసి నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించాలని అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది అని ఇట్టి కార్యక్రమానికి చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల నాయకులు , విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బడులను బ్రతికించుకునేందుకు కృషి చేయాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మటకంమల్లేశం, గొల్లపల్లి హరిబాబు, తోట శ్రీనివాస్, మర్రి రమేష్, లింగంపల్లి జమున మదన్, నేరెళ్లరాజేందర్, అత్తెన పద్మ రాజయ్య పాల్గొన్నారు

## సీఎం సభను విజయవంతం చేయాలి

**సూర్య గంగాధర**



మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల5న చొప్పదండికి వస్తున్నందున సభను విజయవంతం చేయాలని గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్ కోరారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి గారు వస్తున్నందున గంగాధర మండలంలోని అన్ని గ్రామల నుండి భారీగా ప్రజలను తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు.

## సుద్దాల లో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాలలో తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక సంయుక్త శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంటేల్లి నాగరాజు ప్రారంభించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు మండల పశు వైద్యాధికారి పోట్లపల్లి సాహితీ రావు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారుమాట్లాడుతూ... పాడి పశువుల ఆరోగ్యంపై నిరంతర శ్రద్ధ అవసరమని తెలిపారు. గర్భకోశ వ్యాధులకు సరైన సమయంలో చికిత్స అందిస్తే పాడి దిగుబడి పెరిగి రైతుల ఆదాయం మెరుగవుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 20 పశు వులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, వ్యాధి లక్షణాలు ఉన్న పశువులకు చికిత్స అందించారు. అలాగే 15 చిన్న దూడలకు నట్టల మందు తాగించి పశు ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అభిలాష్, గోపాల మిత్ర సూపర్ వైజర్ జవ్వాజి రాములు, గోపాలమిత్రలు కోలే శ్రీకాంత్, అబ్బసాని దినేష్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

